విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

శనివారం 13 ఏప్రిల్ 2024 8పేజీలు

ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘిస్తే

కఠిన చర్యలు

: ముఖేశ్ కుమార్ మీనా

ఎన్నికల ముందస్తు తనిఖీలో భాగంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి శ్రీ ముఖేష్ కుమార్ మీనా తిరుపతి శ్రీ పద్మావతి మహిళా వర్సిటీలో స్వీప్ అవగాహన కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన సెల్ఫీ పాయింటు ను, కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్, ఎస్పీ కృష్ణ కాంత్ పటేల్, జేసి ధ్యానచంద్ర, మున్సిపల్ కమిషనర్ అదితి సింగ్ తదితరులతో కలిసి ప్రారంభించి, సెల్ఫీ పాయింట్ వద్ద ఫోటో దిగి, స్ట్రాంగ్ రూం, కౌంటింగ్ సెంటర్ ఏర్పాట్లను పరిశీలించారు.

వివరాలు మెయిన్‌లో

8లో

వైభవంగా శ్రీ కోదండరాముని రథోత్సవం

గట్టు దాటితే

నోట్ల కట్టలు.. ప్లాట్లు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ఎన్నికల సంగ్రామంలో ఎన్నో ఆసక్తికర సంఘటనలు జరుగుతున్నాయి. ఒక పార్టీ నుంచి మరో పార్టీలోకి వెళ్లడం... ఆ పార్టీ నుంచి మరో పార్టీకి దూకడం సహజంగా మారిపోయింది. ఈ మారడంలో నోట్ల కట్టలు ప్రధాన పాత్ర పోషిస్తున్నాయి. తిరుపతి జిల్లాలోని తూర్పున ఉన్న ఒక నియోజకవర్గంలో నోట్ల కట్టలతో పాటు ఇంటి ప్లాట్లు కూడా పార్టీ మారిన వారికి దక్కుతున్నాయి. "భలే మంచి బేరం" అం టూ పలువురు ఆ పార్టీలోకి దూకేస్తున్నారు.

2

18న ఎన్నికల నోటిఫికేషన్

ఎన్నికల విధులకు గైర్హాజరు అయితే వేటు తప్పదు: జిల్లా కలెక్టర్

విశాలాంధ -చిత్తూరు : ఈనెల 18 సార్వత్రిక ఎన్నిక నోటిఫికేషన్ విడుదల చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఓటర్లుసగిలి షన్మోహన్ పేర్కొన్నారు . శుక్రవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ సమావేశపు మందిరం నందు జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు, డి ఆర్ ఓ.బి.పుల్లయ్య, పూతల పట్టు ఆర్ ఓ చిన్నయ్య, చిత్తూరు ఏఆర్ఓ డాక్టర్ జె.అరుణ లతో కలసి 2024 ఎలక్షన్స్ కు సంబంధించి మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మే 13 పోలింగ్ రోజు న ఓటర్లు దైర్యంగా పోలింగ్ కేంద్రాలకు వచ్చి ఓటు హక్కును వినియోగించు కోవాలన్నారు.ఎన్నికల విధులకు డ్యూటీ వేసిన 12 వేల మంది ఉద్యోగుల కు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కలిగించడం జరిగిందని తెలిపారు. పిఓ, ఏ పి ఓ,ఓపిఓ లకు ర్యాండమైజేషన్ తర్వాత వారికి నియోజకవర్గం కేటాయించడం జరుగుతుందని, వీరికి మే 03 వ తేది నుండి రెండో విడత పి ఓ లు,ఏ పి ఓ లు,ఇతర పోలింగ్ సిబ్బందికి శిక్షణ కార్యక్రమాలు సంబందించిన నియోజకవర్గాలలో సంబందించిన ఆర్ ఓ ల ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమాలను నిర్వహించే సమయం లో పోస్టల్ బ్యాలెట్ ఇవ్వడం జరుగుతుందని, శిక్షణ అనంతరం పోస్టల్ బ్యాలెట్ వినియోగించుటకు 7 నియోజకవర్గాలతో

2లో

విలువ లేని పార్టీలో ఇమడలేకనే రాజీనామా

పూతలపడ్డ అభివృద్ధిపై చర్చకు సిద్ధమే : పూతలపట్టు ఎమ్మెల్యే ఎమ్మెస్ బాబు

విశాలాంధ్ర -చిత్తూరు: విలువ లేని పార్టీలో ఇమడలేకనే వైసీపీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరానని, తన రాజకీయం కాంగ్రెస్ పార్టీ నుంచే కొనసాగుతుందని పూతలపట్టు ఎమ్మెల్యే ఎమ్మెస్.బాబు చెప్పారు. శుక్రవారం ఆయన చిత్తూరులో విలేకరుల సమావేశంలో మాటా డుతూ వైసీపీ లో ఎమ్మెల్యేగా కష్టపడి నియోజకవర్గాన్ని అభివృద్ధి మార్గంలో నడిపించానని అయితే ఈ విషయాన్ని అధిష్టానం గుర్తించకపోవడం బాధాకరమన్నారు. గతంలో పార్టీకి ద్రోహం చేసిన వారిని ఈరోజు పక్కన కూర్చుని పెట్టి టికెట్ ఇవ్వడం ఎంతవరకు న్యాయ మని ప్రశ్నించారు. పూతలపుట్టులో నిర్వహించిన సిద్ధం సభకు స్థానిక వైసిపి ఎమ్మెల్యేగా నాకు ఆహ్వానం రాకపోవడం నా మనసును కలిచి వేసిందన్నారు.వైయస్సార్ పార్టీ నన్ను వాడుకుని వదిలేసిందని

2లో

పాకాల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో

లోగుట్టు ..పెరుమాళ్ళకెరుక

మితిమీరుతున్న డాక్యుమెంట్ రైటర్ల ఆగడాలు

ప్రజల వద్ద నుండి అధిక మొత్తంలో వసూళ్లు

కార్యాలయంలో ఏకంగా సబ్ రిజిస్ట్రార్ పైనే దురుసు ప్రవర్తన

విశాలాంధ్ర - పాకాల : పాకాల పట్టణంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఏం జరుగుతుందో ప్రజలకు అంతు పట్టడం లేదు. కార్యాలయ ఆవరణలోని డాక్యుమెంట్ రైటర్ల ఆగడాలు మితిమీరి పోతున్నాయి. ప్రజల వద్ద నుండి అధిక మొత్తంలో డబ్బులు వసూళ్ళ కు పాల్పడుతున్నారు. ఓ డాక్యుమెంట్ రైటర్ కార్యాలయంలో ఏకంగా సబ్ రిజిస్ట్రార్ పైనే దురుసుగా ప్రవర్తించడంతో ప్రజలు విస్తు పోయారు. డాక్యుమెంట్ రైటర్ సబ్ రిజిస్టర్ పైనే దురుసు గా ప్రవర్తించడం చూసిన ప్రజలు ఎందుకిలా జరుగుతుందో అర్థం కాక

2లో

18న ఎన్నికల నోటిఫికేషన్

(మొదటి పేజీ తరువాయి) పాటుగా చిత్తూరు పార్లమెంట్ కు సంబంధించి నియోజకవర్గాల వారికి బాక్స్ లు ఏర్పాటు చేయడం జరుగుతుందని వారు అక్కడే పోస్టల్ బ్యాలెట్ తో ఓటు హక్కును వినియోగించుకోవడం జరుగుతుందన్నారు. ఎన్నికల నిర్వహణకు డ్యూటీ లు వేసిన సిబ్బంది గైర్హాజరు అయితే వెంటనే సస్పెండ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు.దివ్యాంగులు, 85 సంవత్సరాల పైబడ్డ వారు ఇంటి వద్ద నుండి ఓటు హక్కును వినియోగించు కొనడానికి ఈ నెల 21 నుండి 23 వరకు బి ఎల్ ఓ లు ఇంటింటికి వెళ్లి సర్వే చేసి వారి ఇష్టాఇష్టాలను తెలుసుకోవడం జరుగుతుందన్నారు. సాధ్యమైనంత వరకు పోలింగ్ రోజున పోలింగ్ కేంద్రాలకు వచ్చి ఓటు హక్కును వినియోగించుకొనేల చర్యలు తీసుకుంటామని, పూర్తిగా బెడ్ పై ఉన్న వారు,నడవలేని వారికి ఇంటి నుండి ఓటు వేయడానికి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాజకీయ పార్టీలు ఇంటింటికి వెళ్లి ప్రచారం చేసుకొనుటకు ఎలాంటి పర్మిషన్ లేదని, కానీ ముందస్తుగా సంబంధిత ఎస్ హెచ్ ఓ కు సమాచారం తెలియజేయాలన్నారు. ఎందుకంటే పలు రాజకీయ పార్టీలు ఒకేసారి ఇంటింటికి వెళ్లడం, ఒకే వీధిలో ప్రచారం నిర్వహించుకునే సమయంలో ఇబ్బందులు జరిగే అవకాశం ఉంటుంది కాబట్టి, పోలీసు బందోబస్తుని ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రచారాలకు సమావేశాలకు అనుమతులు తీసుకోవడం జరుగుతుందని, కానీ మైక్ సిస్టంకు, కరపత్రాల పంపిణీకి, పార్టీలు పంపిణీ చేసే ఫుడ్ ప్యాకెట్లు, త్రాగునీటి బాటిల్ పై సంబంధిత పార్టీల గుర్తులు ఉండకూడదని తెలిపారు. ఏ కార్యక్రమం అయిన నిర్వహించుటకు తప్పనిసరిగా పర్మిషన్ తీసుకోవాలని తెలిపారు. మే డే రోజున నిర్వహించే కార్యక్రమాలకు సంబంధించి తప్పనిసరిగా వారు ఏ కార్యక్రమాలు నిర్వహిస్తారు వాటికి సంబంధించి ముందుగానే పర్మిషన్ తీసుకోవాలన్నారు. ప్రవేటు గృహాలకు పార్టీలకు సంబంధించి గుర్తులు స్టిక్కర్స్ ,గోడలకు ఉన్న రంగులకు పర్మిషన్ అవసరం లేదని, కానీ పెద్ద పెద్ద ఫ్లెక్సీలు పార్టీలు గుర్తులు ఉంటే వాటికి సంబంధించిన ఆర్ ఓ నుండి తప్పని సరిగా పర్మిషన్ తీసు కోవాలన్నారు. ఈ నెల 18 న నోటిఫికేషన్ విడుదల చేయడం జరుగుతుందని, 18 నుండి 25 వరకు నామినేషన్లు ప్రక్రియ ఉంటుందని,నామినేషన్లు వేసే అభ్యర్థి ఇంటి నుండి బయలు దేరి నపటి నుండి ఖర్చులు అభ్యర్థి ఖాతాకు జమచేయడం జరుగుతుందన్నారు. సి విజిల్ యాప్ ద్వారా 368 ఫిర్యాదులు రావడం జరిగిందని, 5650 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు.

నోట్ల కట్టలు.. ప్లాట్లు

(మొదటి పేజీ తరువాయి) వచ్చిన కాడికి దండుకోవడానికి చూస్తున్నారు. ఉన్న పార్టీలో విలువ లేకపోవడంతో మరో పార్టీ లోకి వెళ్ళిపోతున్నారు. అలా పార్టీ మారిన వారిని తీసుకొచ్చి మళ్ళీ కండువా కప్పి వారికి నోట్ల కట్టలు ఇచ్చి, ఇంటి ప్లాట్లు కూడా అందజేస్తున్నారు. దీని కోసం రెవెన్యూ అధికారులను బలి చేస్తున్నారనే వాదన కూడా ఉంది. అధికారుల సంతకాలతో ఖాళీ పట్టాలను సొంతం చేసుకుని పార్టీలోకి వచ్చిన వారికి పేర్లు రాసి పట్టాలు ఇస్తున్నారు. డబ్బుకి డబ్బు... ప్లాట్లకు ప్లాట్లు వస్తుండడంతో ఆ పార్టీలోకి వెళ్లడానికి ఆసక్తి చూపిస్తున్నారు. అయితే ఆ ప్లాట్లు ఎంతవరకు వివాదం కాదో స్పష్టంగా తెలియదు. ఒకరికి ఇచ్చిన ప్లాట్లనే మరొకరికి ఇస్తున్నారనే ఆరోపణ కూడా ఉంది. ఎన్నికల్లో ఏ విధంగా అయినా గెలవడానికి ఫణంగా పెట్టేశారు. అసమ్మతి వారైనా అవతలి పార్టీ వారైనా "కొనుగోలు" చేయడమే ధ్యేయంగా పెట్టుకున్నారు. ఇందుకోసం కొందరిని నియమించి "గాలం" వేస్తున్నారు.

విలువ లేని పార్టీలో ఇమడలేకనే రాజీనామా

(మొదటి పేజీ తరువాయి) ఆరోపించారు. నియోజవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని చెప్పారు. నియోజవర్గ అభివృద్ధిపై తాను చర్చకు సిద్ధమేనని తెలిపారు.రాబోయే కాలంలో పిసిసి అధ్యక్షురాలు షర్మిలమ్మను ముఖ్యమంత్రి చేయడమే ప్రధాన ధ్యేయమన్నారు. పూతలపట్టు నియోజకవర్గంలోని బంగారు పాలెంలో 15వ తేదీ పిసిసి అధ్యక్షురాలు షర్మిల బస్సు యాత్ర ఉంటుంది తెలిపారు.

ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్యాయత్నం పరిస్థితి విషమం

విశాలాంధ్ర - చిత్తూరు : రామకుప్పం రాష్ట్ర వ్యాప్తంగా శు క్రవారం వెలువడిన ఇంటర్మీడియట్ బోర్డు పరీక్షా ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించలేక పోయానని మనస్థాపానికి గురై మిత్ర 18 పురుగుల మందు తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడిన సంఘ టన చోటు చేసుకుంది స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఇలాఉన్నాయి. మండల పరిధిలోని సింగసముద్రం గ్రామానికి చెందిన ప్రభావతి కృష్ణమూర్తిల కుమార్తె మిత్ర 18 అనే విద్యా ర్థిని తిరుపతిలోని పద్మావతి కళాశాలలో ఇంటర్మీడియట్ చదువు తుంది. ఈ నేపథ్యంలో శుక్రవారం ఇంటర్మీడియట్ ఫలితాలు వెలువడ్డాయి అయితే పరీక్ష లో ఉత్తీర్ణత సాధించ లేకపోవడంతో మనస్థాపానికి గురై పురుగుల మందు తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడిందని వెంటనే కుటుంబీకులు స్థానికులు గమనించి విద్యార్థినిని హుటాహు టిన 108 అంబు లెన్సు ద్వారా కుప్పం పీఈఎస్ ఆసుపత్రి కి తరలించి చికిత్స నిమి త్తం తరలించారని ఆమె పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు చెబుతున్నారని పేర్కొన్నారు

లోగుట్టు ..పెరుమాళ్ళకెరుక

(మొదటి పేజీ తరువాయి) కార్యాలయ లోగుట్టు పెరుమాళ్ళ కెరుక అని భావిస్తున్నారు. పాకాల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో పాకాల ,పులిచెర్ల, పెనుమూరు ,పూతలపట్టు, ఐరాల మండలాలకు సంబంధించిన ఆస్తుల క్రయ విక్రయాల రిజిస్ట్రేషన్ లు జరుగుతుంటాయి. వీటితోపాటు ఆస్తి తనఖా, వివాహ రిజిస్ట్రేషన్ లు మొదలగునవి జరుగుతుంటాయి. వీటికోసం నిత్యం వందల సంఖ్యలో ప్రజలు కార్యాలయానికి వస్తుంటారు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ ఆవరణలో సుమారు 20 మంది డాక్యుమెంట్ రైటర్లు తిష్ట వేసి ఉంటారు .డాక్యుమెంట్ రైటర్ వ్యవస్థ లేదని ప్రభుత్వం చెబుతున్నప్పటికి సబ్ రిజిస్ట్రార్ కార్యాల యంలో జరిగే వ్యవహారంలో డాక్యుమెంట్ రైటర్లు తల దూర్చడంతోపాటు కీలకంగా వ్యవహరిస్తున్నారు. డాక్యుమెంట్లలో చిన్నపాటి లోపాలను తమకు అనుకూలంగా మార్చుకొని ప్రజలను దోచేస్తున్నారన్న విమర్శలున్నా ఏి. కార్యాలయ సిబ్బందికి లంచాలు ముట్ట చెప్పి వ్యవహారం చక్క దిద్దుతు ంటారని , ప్రజలు తమ పనులను త్వరగా పూర్తి కావాలనే ఆలోచనతో వీరు అడిగినంత సమర్పించుకుంటున్నారు. ఇలాంటి వ్యవహారాలలో ప్రజల వద్ద నుండి అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నట్లు సమాచారం. దీనిపై అధికారులు చర్యలు తీసుకోకపోవడంతో వీరు ఆడిందే ఆట పాడిందే పాట అన్నట్లు సాగుతోంది . గత్యంతరం లేని పరిస్థితుల్లో వీరు అడిగినంత ముట్టజెప్పి తమ పనులు చేసుకుని వెళ్తున్నట్లు ప్రజలు చెప్పుంటారు.గొడవలు నిత్యకృత్యం. ...కార్యాలయంలో డాక్యుమెంట్ రైటర్ లకు, కార్యాలయ సిబ్బందికి వాగ్వాదాలు, గొడవలు నిత్యకృత్యంగా మారిపోయాయి. గత బుధవారం ఓ డాక్యుమెంట్ రైటర్ కార్యాలయంలో ఏకంగా సబ్ రిజిస్ట్రార్ పైనే గొడవకు దిగి దురుసుగా ప్రవర్తించారు. అసభ్య పదజాలంతో దూషించి, నీ అంత తెలుస్తానని గట్టిగా కేకలు వేయడంతో కార్యాలయానికి వచ్చిన ప్రజలు సైతం బిత్తర పోయారు. దీంతో సబ్ రిజి స్ట్రార్ కార్యాలయ సిబ్బందితో కలిసి ఆ డాక్యుమెంట్ రైటర్ పై పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఫిర్యాదు చేశారు.కానీ ఈ ఫిర్యాదు సంగతి ఎటూ తేలలేదు.వ్యవహారం ముదిరితే కార్యాలయంలో జరిగే మొత్తం వ్యవహారం బయటకు వస్తుందని రాజీ పడినట్లు ప్రజలు చర్చించుకుంటున్నారు. కొన్ని రోజుల క్రితం కార్యాలయంలో పనిచేసే మహిళా ఉద్యోగితో మరో డాక్యుమెంట్ రైటర్ కు జరిగిన గొడవ సైతం పోలీస్ స్టేషన్ వరకు వెళ్లి అనంతరం రాజీ పడ్డారు.ఇంత తీవ్రంగా గొడవలు జరగడానికి కారణాలు ఏమిటో అంత చిక్కడం లేదని ప్రజలు భావిస్తున్నారు.కార్యాలయంలో కనిపించని సూచిక బోర్డులు...కార్యాలయంలో జరిగే వ్యవహారాలకు సంబంధించి చెల్లించాల్సిన ధరల సూచిక బోర్డులు కార్యాలయం వెలుపల కనిపించవు. దీంతో డాక్యుమెంట్ రైటర్ల పంట పండుతోంది వారు ఎంత చెబితే అంత ప్రజలు సమర్పించుకోవాల్సిందే.అధిక ధరల వసూలు :వివాహ రిజిస్ట్రేషన్ కొరకు 500 రూపాయల చలానా కట్టాలి . సర్టిఫికెట్ ప్రింటింగ్ ఖర్చులు కోసం మరో 200 రూపాయలు కలిపి 700 ఉండగా వివాహ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ కొరకు రైటర్లు ప్రజల వద్ద నుండి 3000 రూపాయల నుండి ఏకంగా 7వేల రూపాయల వరకు డిమాండ్ చేసి మరీ గుంజుతున్నట్లు విమర్శలున్నాయి. ఇటీవల డాక్యుమెంట్ రైటర్ తో బాగా పరిచయం ఉన్న ఒక వ్యక్తి బంధువుల వివాహ రిజిస్ట్రేషన్ కొరకు వెళ్లగా 2000 రూపాయలు డిమాండ్ చేశాడు అంత డబ్బులు ఎందుకని అడిగితే తనతో పాటు కార్యాలయ మామూళ్ళు,ఆన్లైన్ వర్క్ ,తమ రూము బాడుగ ,కరెంట్ చార్జీలు ఉంటాయని తెలిసిన వ్యక్తి కాబట్టి తక్కువ అడిగానని తాను అడిగినంత ఇవ్వాల్సిందేనని పెద్ద స్వరంతో సమాధానం ఇవ్వడంతో బిత్తర పోవడం అతని వంతయ్యింది. ఇది కేవలం ఒక ఉదాహరణ మాత్రమే ఇలాంటివి నిత్యం కోకొల్లలు.దుకాణదారులు సైతం డాక్యుమెంట్ రైటర్ అవతారం...కార్యాలయంలో డాక్యుమెంట్ రైటర్ వ్యవహారం లాభ సాటిగా ఉండడంతో కార్యాలయ సమీపంలోని దుకాణదారులు సైతం డాక్యుమెంట్ రైటర్ అవతారం ఎత్తారు. పుట్ వేర్ షాప్ యజమాని సైతం డాక్యుమెంట్ రైటర్ గా మారడంతో వ్యవహారం ఎలా సాగుతుందో దీన్నిబట్టి అర్థం చేసుకోవచ్చు. ఇకనైనా సంబంధిత అధికారులు దీనిపై దృష్టి పెట్టి కార్యాలయంలో జరుగుతున్న అక్రమవసూళ్లకు అడ్డుకట్ట వేయాలని ప్రజలు కోరుకుంటున్నారు.ఫిర్యాదులు అందితే చర్యలు :సబ్ రిజిస్ట్రార్ : లక్ష్మీనారాయణ ఈ వ్యవహారంపై సబ్ రిజిస్టర్ లక్ష్మీనారాయణ ను వివరణ కోరగాసూచిక బోర్డ్ కార్యాలయం లోపల ఉంచామని ప్రజలు దీనిని చదువుకోవాలన్నారు. ప్రజల వద్ద నుండి అధిక మొత్తంలో వసూలు చేస్తున్న విషయం తన దృష్టికి రాలేదని అలా వసూలు చేస్తున్నట్లు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు వస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు.

వైకాపా కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం

విశాలాంధ్ర - వి.కోట: మండలంలో శుక్రవారం వైకాపా నాయకులు, కార్యకర్తలు ఆత్మీయ సమావేశం నిర్వహించారు. స్థానిక ఏ. కే. ఫంక్షన్ హాల్ లో జరిగిన సమావేశంలో రాష్ట్ర ముఖ్యమంత్రి గావైయస్ జగన్మోహన్ రెడ్డి ఈ ఐదు సంవత్సరాల కాలంలో జరిగిన అభివృద్ధి పై చర్చించుకున్నారు. మారుమూల గ్రామాలకు సైతం రహదారి సౌకర్యాలు కల్పించడంతో పాటు గ్రామాల్లో సిమెంటు రోడ్లు నిర్మించడం అలాగే ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా పారిశుధ్య పర్యవేక్షణ, త్రాగునీటి సమస్యలు తీర్చిన ఘనత లాంటి వాటిని గుర్తుచేశారు. సంక్షేమానికి పెద్దపీట వేసి ప్రతి గడపకు మేలు చేసి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిల్చిన ముఖ్యమంత్రి గా వైయస్ జగన్ మోహన్ రెడ్డి నిలిచారన్నారు. రాష్ట్రం మళ్లీ సంక్షేమం వైపు నడవనించాలంటే రానున్న సార్వత్రిక ఎన్నికల్లో మళ్లీ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలని అలాగే పలమనేరు ఎమ్మెల్యే అభ్యర్థిగా వెంకటేగౌడ ను గెలిపించేందుకు చిత్తూరు ఎంపీ అభ్యర్థిగా రెడ్డప్ప గెలిపించేందుకు నాయకులు, కార్యకర్తలు కలసి రావాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్. వెంకటేగౌడ, ఎంపిపి యువరాజ్, వైస్ ఎంపీపీ లు లక్ష్మణ్ రెడ్డి, డాక్టర్ తమీం ఖాన్, మండల కన్వీనర్ బాలగురునాథ్, రాష్ట్ర కార్యదర్శి పి. ఎన్. నాగరాజు, తో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇంటర్‌లో వాణీ విద్యార్థుల విజయం...

విశాలాంధ్ర - వి.కోట: రాష్ట్ర వ్యాప్తంగా శుక్రవారం వెలువడిన ఇంటర్మీడియట్ ఫలితాలలో వాణి జూనియర్ కళాశాల వికోట విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. ద్వితీయ సంవత్సరం ఫలితాలలో ఎంపీసీ లో ఎస్. కుమార్ రెడ్డి 965/1000, టి. కావ్య 955/1000, సాధించారు. బైపీసీలో జి. సోనియా 925/1000, సాధించగా సిఇసిలో అక్షయ 956/1000 మార్కులు సాధించి ఉత్తమ విద్యార్థులు గా నిలిచారు. అలాగే ఇంటర్ ప్రథమ సంవత్సర ఫలితాలలో ఎంపీసి లో మైనవతి 461/470, దర్శిని 454/470, మార్కులు సాధించగా బైపీసి లో హసీనా 422/440, ఎస్. సలేహా అంజుమ్ 420/440, బి. అంకిత 416/440. మార్కులు సాధించారు. సిఇసిలో ఎస్. నజీవుల్లా 462/500, శివ శంకర్ 456/500 మార్కులు సాధించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కరస్పాండెంట్ డా. బాలగురునాథ్, ప్రిన్సిపాల్ మరియు అధ్యాపక బృందం అభినందించారు.

ఇంటర్ ఫలితాల్లో మునినారాయణ ప్రభంజనం

విశాలాంధ్ర - బైరెడ్డిపల్లి: ఇంటర్ ఫలితాల్లో బైరెడ్డిపల్లి మునినా రాయణ జూనియర్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించి ప్రభంజనం సృష్టించారు. ఇంటర్ మొదటి సంవత్సరం ఫలితాలలో ఎంఈ సి గ్రూ పుకు చెందిన టి దేవిశ్రీ 487, ఎంపీసీ గ్రూప్‌కు సంబ ంధించి హారిక 459, కే చైతన్య 457,జి అశ్విని 456, టీ హేమంత్ కుమార్454, మార్కులు సాధించారు. బి హర్షిని 426, ఎం గానవి 421, మార్కులు సాధించారు. అదేవి ధంగా సీనియర్ ఇంటర్ విద్యార్థులు ఎంపీసీ గ్రూపుకు సంబంధించి ఎన్ రిజ్వాన్ 965 , టీ కమల 964, హెచ్ ఆర్ వాణిశ్రీ 957 మార్కులు సాధించారు. అత్యుత్తమ మార్కు లు సాధించిన విద్యార్థి విద్యార్థులకు మరియు ప్రిన్సిపాల్, కళాశాల అధ్యాపక బృందానికి కళాశాల కరస్పాండెంట్ వి మహేష్, ఐకాన్ బ్యాచ్ సీఈవో వి సుమంత్,లు అభినందనలు తెలిపారు

ఉత్తమ ఫలితాలు సాధించిన ప్రభుత్వ జూనియర్ కళాశాల

విశాలాంధ్ర - సోమల : సోమల మండలం లో ని శ్రీ కె.వి.ఎన్. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు గత నెలలో ప్రథమ ,ద్వితీయ సం.ల విద్యార్థులు పరీక్షలు కు ద్వితీయ సంవత్సరం వారు 70 మంది హాజరయ్యారు .అందులో 40 మంది ఉత్తీర్ణత సాధించి 57 శాతంగాను ప్రథమ సం.లో97 .అంది హాజరు కాగా 33 మంది ఉత్తీర్ణత సాధించి 34 శాతం గా నమోదైంది. ఈ క్రమంలో ద్వితీయ సంవత్సరం లో 1000 మార్కుల కుగాను ఎస్.స్వాతి ఎం.పి.సి.లో 897 మార్కుల ను బి.అనూష 819 మార్కుల ను సి.ఈ. సి.లోఎస్.సానియా బై.పి.సి.లో800 మా ర్కుల సాధించారు.అలాగే ఒకేషనల్ (వృత్తి విద్యా కోర్సులు) లో వి.చందన ,863 మార్కుల నుటీ. నాగ మని 860 మార్కుల ను,యోగీశ్వరి 854 మార్కుల ను నాగవేణి.బి.853 మార్కుల ను బి.నందిని.830 మార్కుల ను పి.అను 825 మార్కుల ను సాధించిన ట్లు కళాశాల ప్రిన్సిపాల్ గంగధర్ నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తీర్ణత సాధించిన విద్యార్థిని విద్యా ర్థుల కు కళాశాల అధ్యాపకులు తల్లిదండ్రులు అభినందనలు తెలియజేశారు..

ఇంటర్ పరీక్ష ఫలితాలలో శ్రీసత్యం విద్యార్థులు సూపర్ హిట్

విశాలాంధ్ర - నాయుడుపేట: ఇంటర్మీడియట్ బోర్డు శుక్రవారం నాడు ప్రకటించిన ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాలలో సూళ్లూరుపేట శ్రీ సత్యం జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యున్నత ప్రతిభ కనబరిచి,డివిజన్ ఫస్ట్ గా నిలిచారు. సీనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగం నందు పి జ్యోతిక 988 మార్కులు సాధించి నాయుడుపేట డివిజన్ నందు మొదటి స్థానంలో గెలిచింది. వైష్ణవి 977,కావ్య 976 మార్కులు సాధించారు.బైపీసీ గ్రూప్ నందు అనూజా భారతి 958 మార్కులతో టౌన్ ఫస్ట్, యు.ప్రీతిక,టి.ఎం.శ్రీజ 955 మార్కులతో సంయుక్తంగా రెండో స్థానంలో నిలిచారు. సీఈసీ గ్రూప్ నందు నితీష్ రెడ్డి 884 మార్కులతో టౌన్ ఫస్ట్ సాధించారు. జూనియర్ ఇంటర్ ఫలితాలలోను విద్యార్థులు సత్తాచాటారు.సీఈసీ గ్రూప్ నందు జాహ్నవి 480 మార్కులతో నాయుడుపేట డివిజన్ ఫస్ట్ సాధించింది. ఎంపీసీ గ్రూప్ నందు మానస,సాక్షి సింగ్ 462 మార్కులతో సంయుక్తంగా టౌన్ సెకండ్ గా నిలిచారు. బైపిసి విభాగం 426 మార్కులతో టౌన్ ఫస్ట్ సాధించగా ఎం పల్లవి 425 మార్కులతో టౌన్ సెకండ్ కైవసం చేసుకుంది. ఎం ఈ సి విభాగం నందు దినేష్ 417, త్రినేత్ర 415 మార్కులతో టౌన్ ఫస్ట్ సెకండ్లుగా నిలి చారు. ఇంతటి అత్యున్నత ఫలితాలను సాధించిన తమ కళాశాల విద్యార్థులను అధ్యాపక బృందాన్ని కళాశాల ప్రిన్సిపాల్ పెమ్మారెడ్డి గిరిధర్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.విద్యార్థులకుప్రోత్సాహకగాదబహుమతులను అందజేశారు.

టిఎంఆర్ విద్యార్థుల ఘనవిజయం

విశాలాంధ్ర - నాయుడుపేట: టిఎంఆర్ కళాశాల విద్యార్థులు శుక్రవారం ఇంటర్మీడియట్ బోర్డు ప్రకటించిన ఫలితాలలో అత్యున్నత ఫలితాలు సాధించాలని కళాశాల కరస్పాండెంట్ తంబిరెడ్డి.మనోహర్ రెడ్డి అన్నారు తమ కళాశాల నందు సీనియర్ ఇంటర్ ఎంపీసీ గ్రూప్ నందు లావణ్య లహరి 982,దేశ్మిత 979, ఎస్.కె సుమియా 976, జాహ్నవి 975 మార్కులు సాధించారని తెలిపారు. బైపిసి విభాగం నందు ఎస్కే రినాజ్ 975, ఎస్.కె సఫాలాజాన్ 974, ష్రిఫాబైరెల్ 925 మార్కులు సాధించినట్లు ఆయన తెలిపారు. జూనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగం నందు గీతిక 459, శ్రీజ 454, హాసిని 452,తన్మయి 451 మార్కులు సాధించారు. సిఇసి గ్రూపు నందు రాజశ్రీ 435 బైపిసి విభాగం నందు సఫియాజాన్ 423 మార్కులు, కేథరిన్ స్పందన 404 మార్కులు సాధించినట్లు మనోహర్ రెడ్డి తెలిపారు. అద్భుత ఫలితాలు సాధించిన కళాశాల విద్యార్థిని, విద్యార్థులను మనోహర్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. తమ కళాశాల అధ్యాపక బృందాన్ని ఈ సందర్భంగా మనోహర్ రెడ్డి శాలవాళ్ళతో సత్కరించారు.

171 గంగాధర్ నెల్లూరు శాసనసభ ఎస్సీ నియోజకవర్గం

విశాలాంధ్ర - కార్వేటినగరం : 171 గంగాధర నెల్లూరు శాసనసభ ఎస్సీ నియోజకవర్గ పరిధిలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్నందున ఆరు మండలాల పరిధిలో జరుగు మరియు ఊరేగింపులకు జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు సంబంధిత రిటర్నింగ్ అధికారి 171 గంగాధర్ నెల్లూరు వారి ద్వారా అనుమతి తీసుకొనవలెనని ఆదేశించడం అయినది. అట్లు ఊరేగింపులు జాతరలు చేసిన ఎడల ఎన్నికల ప్రవర్తన నియమావళి మేరకు చర్య గైకొన బడునని రిటర్నింగ్ అధికారి, అలాగే కార్వేటినగరం మండల తాసిల్దార్ బి పుష్పకుమారి తెలియజేశారు.

ఈఎస్ఐ పారిశుద్ధ్య కార్మికులకు వెంటనే జీతాలివ్వాలి

– సూపరింటెంట్‌కి వినతి పత్రం ఇచ్చిన ఏఐటీయూసీ నాయకులు

విశాలాంధ్ర – తిరుపతి : ఈఎస్ఐ హాస్పిటల్లో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు సెక్యూరిటీ సిబ్బందికి గత మూడు నెలలుగా జీతాలు అనేక ఇబ్బందులు పడుతున్నారని వారికి వెంటనే జీతాలు మంజూరు చేయాలి అని– పాత హాస్పిటల్లో పనిచేస్తున్న కార్మికులకే కొత్త భవనంలో వైద్య సేవలు అందిస్తున్న కార్మికుల సంఖ్యను పెంచకుండా పాత కార్మికులనే కొనసాగిస్తూ పనిభారాన్ని పెంచుతున్నారని సూపర్డెంట్‌కి వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఎన్ చంద్రశేఖర్ రెడ్డి నగర ప్రధాన కార్యదర్శి ఎన్ డి రవిలు మాట్లాడుతూ ఈఎస్ఐ హాస్పిటల్ నందు చాలా తక్కువ వేతనాలు ఇస్తున్నారని 8500 వేతనంతో ఎలా బ్రతకాలని ఇస్తున్న తక్కువ జీతం కూడా సకాలంలో చెల్లించక మూడు నెలలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఉగాది పండుగ సందర్భంగా ఆయన జీతాలు ఇమ్మని పారిశుద్య కార్మికులు కాంట్రాక్టర్ ను కోరిన ఫలితం లేకుండా పోయిందని అందుకే ఏఐటి యుసి నాయకత్వాన్ని పిలిచి ఈరోజు హాస్పిటల్ సూపర్డెంట్ గారి కి వినతి పత్రం సమర్పించడం జరిగిందని 15 రోజుల్లోపు కార్మికుల జీతాలు చెల్లించని పక్షంలో 27వ తేదీ నుండి విధులు ఆపి సమ్మెలో కెళ్తామని వారు అన్నారుకార్మికులు జీతాలపై మాత్రమే ఆధారపడి జీవించే వాళ్ళని చాలామంది ఇఎమ్ఐలు చెల్లించేవారు ఉన్నారని ఇళ్లకు బాడుగులు చెల్లించాలని జీవనం సాగించాలని ఇలా మూడు నెలలకు ఒకసారి ఆరు నెలలకు ఒకసారి జీతాలు చెల్లిస్తే ఎలా బ్రతకాలి అని వారు అన్నారు అలాగే పాత భవనంలో ఉన్న రెండు అంతస్తుల లో పనిచేసే 30 మంది కార్మికులతోనే కొత్త భవనం 5 అంతస్తుల భవనాన్ని ప్రారంభించి పాత కార్మికుల వద్ద అదనపు పని భారం పెట్టి పనులు చేయించడం చాలా దుర్మార్గమని వెంటనే కార్మికుల సంఖ్యను పెంచాలి అని కాంట్రాక్టర్ వద్ద నుండి జీతాలు చెల్లించాలని 15 రోజుల లోపు సమస్యను పరిష్కరించే దిశగా సూపర్డెంట్ చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో విధులను ఆపి ఆందోళన కార్యక్రమాలు నిర్వహించాల్సి వస్తుంది అని సూపర్డెంట్‌కి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు రామకృష్ణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు నరసింహులు నాయకులు నాగభూషణం,లింగమ్మ ,ఇంద్రమ్మ ,ముని కేశవులు ధనలక్ష్మి పుష్ప శేఖర్ పాల్గొన్నారు సూపర్డెంట్ కాంట్రాక్టర్ రవిని పిలిచి వెంటనే సమస్యను పరిష్కరించాలని ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈఎస్ఐ హాస్పిటల్ పారిశుద్ధ్య కార్మికులు సెక్యూరిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ అభ్యర్థి రాంకుమార్ రెడ్డి విశృత ప్రచారం

విశాలాంధ్ర – వెంకటగిరి : తిరుపతి జిల్లా అధ్యక్షులు, వెంకటగిరి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి గౌరవ శ్రీ నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా డక్కిలి మండలంలో ,దగ్గవోలు ,కె బి పల్లి, పాతనాలపాడు, చాకలపల్లి గ్రామపంచాయతీకి విచ్చేసిన సందర్భంగా గ్రామ ప్రజలు, ఘనంగా స్వాగతించినారు, అనంతరం రోడ్ షో లో పాల్గొని ప్రజల ఉద్దేశిస్తూ మాట్లాడుతూ ప్రజలందరూ సంతోషంగా ఉండాలంటే అత్యధిక మెజార్టీతో మన జగన్మోహన్ రెడ్డి గెలిపించుకోని మరల ముఖ్యమంత్రిగా చేసుకోవాలని చెప్పారు. మీకు రావాల్సినటువంటి పథకాలను సకాలంలో అందించాలంటే అది మన జగన్మోహన్ రెడ్డి గారికి మాత్రమే సాధ్యమని ఇది మరి ఎవరికి సాధ్యం కాదని చెప్పారు. వెంకటగిరి నియోజకవర్గ ప్రజలు 2019 సంవత్సరంలో రామ నారాయణ రెడ్డిగారిని వైఎస్ఆర్ ఎమ్మెల్యేగా గెలిపించారు కానీ రామా నారాయణ రెడ్డి ఎటువంటి అభివృద్ధి పనులు చేయకుండా తెలుగుదేశం పార్టీ నాయకులకు కొమ్ముకాసి వెంకటగిరి ప్రజలను మోసం చేశారని చెప్పారు. ఇప్పుడు తెలుగుదేశం పార్టీ ద్వారా వచ్చి వెంకటగిరి నియోజకవర్గం లోని ప్రజలను నాయకులను తెలుగుదేశం పార్టీలోకి చేరుస్తానని చెప్తున్నారు కానీ దానికి తగినట్లు వెంకటగిరి ప్రజలు తగిన బుద్ధి చెప్తారని చెప్పారు. వెంకటగిరి నియోజకవర్గానికి వైయస్సార్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసింది నేనేనని మీరందరూ నన్ను అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే అభివృద్ధిని పరుగులు తీయిస్తానని చెప్పారు. మీరందరూ జనార్ధన్ రెడ్డి , రాజ్యలక్ష్మి మ్మ పరిపాలన ఏవిధంగా ఉంటుందో చూశారు. అదేవిధంగా అ కుటుంబం నుంచి వచ్చిన నాకు కూడా అవకాశం ఇచ్చినట్లయితే అభివృద్ధి ఎలాగా ఉంటుందో మీకు ఐదు సంవత్సరాలలో చేసి మీకు చూపిస్తానని చెప్పారు.

పవన్ కళ్యాణ్‌ను బలపరిచి గాజుగ్లాసు గుర్తుకు ఓటేయ్యండి

– ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు

విశాలాంధ్ర – తిరుపతి : పవన్ కళ్యాణ్‌ను బలపరుస్తూ తిరుపతిలో గాజు గ్లాసు గుర్తుకు ఓటేసి తనను గెలిపించాలని తెలుగుదేశం. .బిజేపి బలపరుస్తున్న జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసలు కోరారు. తిరుపతిలో అవినీతి పాలన అంతానికి ప్రజలు నిర్ణయం తీసుకున్నారని వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పాటు ఖాయమని ఆరణి శ్రీనివాసులు ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం ఉదయం తెలుగుదేశం.. .బిజేపి బలపరుస్తున్న జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు 42,43 డివిజన్లలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. టిడిపి క్లస్టర్ ఇన్చార్జీ ఆర్ సి మునికృష్ణ ఆధ్వర్యంలో 42,43 డివిజన్ల పరిధిలోని అన్నారావు సర్కిల్ నుంచి ప్రారంభమైన ప్రచారం శాంతినగర్, ప్రశాంతి నగర్, సప్తగిరి నగర్, రైల్వే కాలనీ, కేటి రోడ్డులో జరిగింది. రెండు డివిజన్ లలోని ప్రజలు ఎన్డీఏ కూటమి అభ్యర్థి ఆరణి శ్రీనివాసులుకు అడుగడుగున హారతలు పట్టి స్వాగతం పలికారు. ప్రచారంలో భాగంగా టిఫిన్ అంగడలో ఆరణి శ్రీనివాసులు దోశలు వేశారు. అలాగే రోడ్డు పక్క న చొక్కా లను ఇస్త్రీ చేశారు. గత ఐదేళ్ళ వైఎస్సార్ కాంగ్రెస్ పాల నలో తిరుపతిలో అవినీతి రాజ్యమేలిందని ఆరణి శ్రీనివాసులు ఆరో పించారు. పవన్ కళ్యాణ్ ను ప్రజలు బలపరిచి ఎన్నికల్లో జనసేన గుర్తైన గాజు గ్లాసు కు ఓటేసి తనను గెలిపించాలని ఆయన కోరారు. అలాగే తిరుపతి పార్లమెంట్ కు బిజేపి అభ్యర్థి వరప్రసాద్ ను కమలం గుర్తుపై ఓటేసి గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మోహన్, మందలపు మోహన్ రావు, టిడిపి క్లస్టర్ ఇన్ చార్జీలు పులుగోరు మురళీ, శ్రీధర్ వర్మ, దంపూరు భాస్కర్, సురా సుధాకర్ రెడ్డి, పుష్పవతి యాదవ్ టిడిపి సీనియర్ నాయకులు కోడూరు బాలసుబ్రమణ్యం, ఎడిఫై ప్రణీత్ అలాగే యూనిట్ ఇన్చా ర్జీలు మహేష్ యాదవ్, ఊట్ల శ్రీనివాస యాదవ్, ఆర్పీ శ్రీనివా సులు, శ్రీలక్ష్మీ, వార్డు అధ్యక్ష కార్యదర్శులు రూపేష్, ఎస్ వి ఎం శ్రీధర్, శంకర్, జగన్నాథం, సురేందర్ రెడ్డి, వెంకట్ రెడ్డ, ధనం జయ, సీనియర్ మహిళ నాయకులు సింధూజ రేవతి, జయంతి, వాణి,మునిరత్నం నాయుడు,జనసేన ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు పసుపులేటి హరిప్రసాద్, ఆకేపాటి సుభాషిణి, రాజారెడ్డి, ఆనంద్, బత్తిన మధుబాబు, , రాజేష్ యాదవ్, , మునస్వామి, చందులు, బిజేపీ నుంచి సామంచి శ్రీనివాస్, నాధముని రెడ్డి, ప్రేమ్ కుమార్, నరేష్, మురళీ, ప్రభాకర్ , శేఖర్ పాల్గొన్నారు.

వైఎస్సార్సీపీ విజయమే అందరి లక్ష్యం

విశాలాంధ్ర – కార్వేటినగరం: వైఎస్సార్సీపీ విజయమే లక్ష్యంగా పార్టీశ్రేణులు పనిచేయాలని ఎంపీపీ లతబాలాజీ అన్నారు. గురువారం మండల పరిధిలోని సీడీ కండ్రిగ గ్రామంలో స్థానిక సర్పంచ్ మంగమ్మ, ఎంపీటీసీ ధన్రాజ్ ధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం ఐదేళ్లు అమలుచేసిన సంక్షేమ పథకాల లబ్దిని, గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధిని ప్రతి ఒక్కరూ గుర్తు పెట్టుకోని ఫ్యాన్నుర్తుపై ఓటు వేసి జీడీనెల్లూరు ఎమ్మెల్యే అభ్యర్థి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కళత్తూరు నారాయణస్వామి కుమార్తె కృపాలక్ష్మిని, ఎంపీ అభ్యర్థి రెడ్డెప్పను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా జగనన్న ప్రభుత్వంలో గతంలో ఎన్నడూ లేని విధంగా ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి చేసిన అభివృద్ధిని దృష్టిలో పెట్టుకోవాలన్నారు చరిత్రలో లేని విధంగా సంక్షేమ పథకాలను మహిళల పేరిట అందించిన జగనన్న రుణాన్ని ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి మన రుణం తీర్చుకోవాలని కోరారు. డబ్బు మద్యం, బిరియానీలతో మభ్యపెడు తున్న టీడీపీకి ఓటు వేస్తే జగనన్న అందించిన సంక్షేమ పథకాలన్నీ కనుమరుగు అవుతుం దన్నారు. పుట్టిన శిశువు నుంచి వృద్ధాప్యం వరకు సంక్షేమ పథకాలను అందించిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని 2024 ఎన్నికల్లో ఆదరించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి జగనన్న అందించిన సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రచారాన్ని కొనసాగించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ ధనంజయవర్మ. ఏఎంసీ డైరెక్టర్ ఆకుల గోపి, శ్రీనివాసులుయాదవు, రాజారాం యాదవు, లక్ష్మీపతిరెడ్డి, కుప్పారెడ్డి, ముద్దుక్రిష్ణ, మురళీ, పలువురు పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంటర్ ఫలితాల్లో 100 శాతం ఉత్తీర్ణత

విశాలాంధ్ర– సత్యవేడు: ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో సత్యవేడు ప్రభుత్వ జూనియర్ కళాశాల,అంబేద్కర్ బాలికల గురుకుల కళాశాల విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలను ఇంటర్మీడియట్ బోర్డ్ అధికారులు శుక్రవారం విడుదల చేశారు. ఈ నేపథ్యంలో సత్యవేడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రెండవ సంవత్సరం విద్యార్థులు 88 మంది పరీక్షలకు హాజరు కాగా 88 మంది ఉత్తీర్ణులయ్యారు. మొదటి సంవత్సరం విద్యార్థులు 73 మంది పరీక్షలు రాయగా 73 మంది ఉత్తీర్ణులైనట్టు స్థానిక కళాశాల ప్రిన్సిపాల్ జగన్మోహన్ ఆచార్యులు పేర్కొన్నారు. ఇందులో ఇంటర్ రెండవ సంవత్సరం ఎంపీసీ గ్రూపు సంబంధించి 1000 మార్కులు గాను 939 మార్కులు సాధించి విద్యార్థి మునిశ్రీ మొదటి స్థానంలో నిలవగా,920 మార్కులతో దిలీప్ కుమార్ రెండవ స్థానంలో నిలిచారు .బైపిసి గ్రూపులో 949 మార్కులు సాధించి విద్యార్థి వినోలియా మొదటి స్థానంలో నిలవగా, పురుషోత్తం 900 మార్పులు సాధించి రెండవ స్థానంలో నిలిచారు. సిఈసి గ్రూపులో 772 మార్కులు సాధించి బాలసుబ్రమణ్యం మొదటి స్థానంలో నిలవగా,769 మార్కులతో గోపిక రెండవ స్థానంలో నిలిచారు. హెచ్ఈసి గ్రూపులో 665 మార్కులు సాధించి విద్యార్థి గిరి మొదటి స్థానంలో నిలవగా,648 మార్కులతో విద్యార్థి ప్రీతీమ రెండవ స్థానంలో నిలిచారు. అలాగే డాక్టర్ అంబేద్కర్ బాలికల గురుకుల కళాశాలలో ఇంటర్ విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఇందులో ఇంటర్ రెండవ సంవత్సర సంబంధించి 75 మంది విద్యార్థినులు పరీ క్షలకు హాజరు కాక 75 మంది ఉత్తీర్ణులు కాగా మొదటి సంవత్సరంలో 72 మంది విద్యార్థినులకు 72 మంది ఉత్తీర్ణులైనట్టు బాలికల గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ ప్రసూన పేర్కొన్నారు. రెండవ సంవత్సరం బైపిసి గ్రూపులో డి లావణ్య 986 మార్కులు సాధించి మొదటి స్థానంలో నిలవగా, 928 మార్కులతో మమత రెండవ స్థానంలో, 915 మార్కులతో జోష్ణ మూడో స్థానంలో నిలిచారు. ఎంపీసీ గ్రూపులో 948 మార్కులతో రేష్మ మొదటి స్థానంలో నిలవగా,917 మార్కులతో వైష్ణవి రెండో స్థానం లో,897 మార్కులతో హేమలత మూడవ స్థానంలో నిలిచారు. అలాగే మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్ ఎంపీసీ గ్రూపులో 463 మార్కులతో రోజ మొదటి స్థానంలో, 461 మార్కులతో త్రిష రెండవ స్థానంలో,459 మార్కులతో మానస మూడో స్థానంలో నిలవగా బైపీసీ గ్రూపులో 427 మార్కులతో గీతిక మొదటి స్థానంలో,426 మార్కులతో హర్షిత రెండవ స్థానంలో,421 మార్కులతో భువన భాషిత మూడో స్థానంలో నిలిచారు. కాగా ఈసారి ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో సత్యవేడు ప్రభుత్వ జూనియర్ కళాశాల, డాక్టర్ అంబేద్కర్ బాలికల గురుకుల కళాశాలలో వందకు వందశాతం ఉత్తీర్ణులు కావడం జరిగింది.

ఎనిమిదో వార్డ్‌లో విస్తృత పరాచారం నిర్వహించిన బాలయ్య

విశాలాంధ్ర- వెంకటగిరి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమ్యూనిటీ డెవలప్మెంట్ బోర్డ్ చైర్మన్, తిరుపతి జిల్లా వైఎస్సార్సీపీ అధ్యక్షులు, వెంకటగిరి నియోజకవర్గ శాసనసభ అభ్యర్థి నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకువెంకటగిరి మునిసిపల్ వైస్ ఛైర్మన్ శాతరాసి బాలయ్య ఆధ్వర్యంలో 8వ వార్డ్ మరాటపల్లి మిట్ట కానీలో ఇంటింటి ప్రచారం వైఎస్సార్సీపీ అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి, అభ్యర్థి మద్దెల గురుమూర్తి ఫాన్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజారిటీ తో గెలిపించాల్సిందిగా వైస్ ఛైర్మన్ శాతరాసి బాలయ్య నేతృత్వం లో ఇంటింటి ప్రచారం.నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి గెలిపించుకుంటాం: 8వ వార్డ్ ప్రజలుప్రజలలో వైఎస్సార్సీపీ ప్రభుత్వం పట్ల నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి అభ్యర్థిత్వం పట్ల సంతోషం వ్యక్తం చేస్తుండటం చూస్తుంటే చాలా సంతోషంగా ఉందని వైస్ ఛైర్మన్ బాలయ్య అన్నారు.కొత్తగా ఏర్పడ్డ మరాటపల్లి మిట్ట కాలనీలో నివసిస్తున్న కుటుంబాలకు వైఎస్సార్సీపీ ప్రభుత్వం వచ్చాకనే కనీస వసతులు అందాయని,తాగునీటి సమస్య తీరిందని, జగన్మోహన్ రెడ్డి ని మళ్ళీ గెలిపించుకుంటాం అని నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి గెలిపిం చుకుంటాం అని ప్రజలు స్వచ్ఛందంగా అభిప్రాయపడ్డారు.లిఈ ప్రచార కార్యక్రమం లోవైస్ ఛైర్మన్ శాతరాసి బాలయ్య పాటు డైరెక్టర్ జలగం కామాక్షి పెరియవరం పంచాయతీ మాజీ ఉపసర్పంచ్ నారి సురేష్,వైఎ స్సార్సీపీ నాయకులు శాతరాసి సోమశేఖర్ ,మేరిగ రమణమ్మ , సచివాలయ కన్వీనర్ శాతరాసి దామోదర్ గ,వైఎస్సార్సీపీ నాయకులు దావాల వెంకటేష్ ,వయ్యావురు భాస్కర్ ,వయ్యావురు ధనుంజయ ,వయ్యావురు సుమన్ మరియు వైఎస్సార్సీపీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

ఐఎన్‌టిఎస్ ఓ ఫలితాలలో శ్రీ చైతన్య ప్రభంజనం

విశాలాంధ్ర - నాయుడుపేట రూరల్: ఇటీవల నిర్వహించిన ఇంటర్నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలంపియాడ్ సెకండ్ లెవెల్ ఫలితాలలో నాయుడుపేట శ్రీ చైతన్య విద్యార్థులు అత్యంత ప్రతిభను కనబరిచి ప్రభంజనం సృష్టించారు. పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న కె. గీతా జాహ్నవి మొదటి బహుమతిగా లాప్టాప్ ను సాధించింది. అదేవిధంగా రెండవ, నాల్గవ, ఐదవ బహుమతులను డి.జితిన్ సూరజ్, ఎం. పూజిత, కె. ఉపేష్ కుమార్, కె. మోహిత, కె. సునేత్ర, ఎన్. శ్రీనిధి లు సాధించారు. వీరికి నాయుడుపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ వి. శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదగా బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ అంబటి రవీంద్ర మాట్లాడుతూ తమ పాఠశాలలో ఉన్న ప్రోగ్రామ్స్ వల్ల విద్యార్థిని విద్యార్థులు ఇలాంటి ఎన్నో విజయాలను సాధించగలుగుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో అకాడమిక్ కోఆర్డినేటర్ వెంకటేశ్వర్లు, పాఠశాల డీన్ శ్రీనివాసులు, ఇంచార్జ చిరంజీవి, ఉపాధ్యాయులు ప్రేమ్ కుమార్, శ్రీదేవి, రేఖ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభ చూపిన శ్రీప్రతిభ జూనియర్ కళాశాల విద్యార్థులు

విశాలాంధ్ర - నాయుడుపేట : శుక్రవారం ఇంటర్మీడియట్ బోర్డు వెల్లడించిన పరీక్షా ఫలితాలలో సూళ్లూరుపేట శ్రీప్రతిభ జూనియర్ కళాశాల విద్యార్థులు, తమ ప్రతిభను చూపారు.జూనియర్ ఇంటర్,సీనియర్ ఇంటర్ రెండు ఫలితాలలోను తమ సత్తా చాటారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఎంపీసీ గ్రూపులో ఎం ముని కిరణ్ 463 మార్కులతో టౌన్ ఫస్ట్ గా నిలిచాడు.ఐ.రామ్ చరణ్ 461, కే.మునిపూర్ణిమ 456,వి.నందిని 448 మార్కులు సాధించి టౌన్ విజేతలుగా నిలిచారు.బైపీసీ గ్రూపులో వై.బేగ్ 409 ఎం.అలీనా 381మార్కులు సాధించారు.సీఈసీ గ్రూపులో ఐ.మధుమిత 422 మార్కులు సాధించింది.సెకండ్ ఇయర్ ఎంపీసీలో దువ్వూరు కృషితరెడ్డి 981 మార్కులతో కళాశాలలో ప్రథమ స్థానంలో నిలువగా,టి.నానిచరణ్ 972, ఎన్.రేవంత్ కుమార్ 972,జే.దీపిక 971 మార్కులు సాధించారు.బైపీసీ గ్రూప్ నందు ఎం.శ్రియ 943 మార్కులతో కళాశాల ప్రథమ స్థానంలో నిలిచింది.ఎంఈసి గ్రూపులో వి.ప్రదీప్ 888 మార్కులతో టౌన్ ఫస్ట్ సాధించాడు.సీఈసీ గ్రూపులో ఆర్.కామేష్ 823 మార్కులతో టౌన్ ఫస్ట్ సాధించాడు.ఈసందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో శ్రీప్రతిభ జూనియర్ కాలేజీ మరియు విక్రమ్ జూనియర్ కళాశాలల కరస్పాండెంట్ జలదంకి విజయబాబురెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులందరూ భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.ఇంతటి ఘనమైన విజయాలను సాధించిన విద్యార్థులకు నగదు బహుమతులు అందించి అభినం దించారు. అలాగే వారిని అడుగడుగునా వెన్నంటి ప్రోత్సహించిన అధ్యాపకులు అందరినీ అభినందించారు. తమ కళాశాలపై అచంచలమైన విశ్వాసాన్ని ఉంచి,అత్యధిక సంఖ్యలో తమ కళాశాలలో విద్యార్థులను చేరిపిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులకు రుణపడి ఉంటామని ఆయన తెలిపారు. ఇంటర్మీడియట్ తర్వాత ఉన్నత విద్య అభ్యసించడానికి వెళ్లే విద్యా ర్థులకు, తమ కళాశాల అధ్యాపక బృందం మార్గదర్శకులుగా ఉంటూ దశ దిశ నిర్దేశికం చేస్తామని తెలిపారు.విద్యార్థులకు ఉన్నత విద్యా అభ్యసించడానికి ఎటువంటి అనుమానాలు ఉన్నా, తమను సంప్రదిస్తే వారి అనుమానాలను నివృతి చేస్తామని తెలిపారు. తమ కళాశాలలో చదివి ఉన్నత స్థానాలలో ఉన్న పూర్వ విద్యార్థులను ఆదర్శంగా తీసుకుని, విద్యార్థులు అందరూ సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు.

పెంగరగుంట పంచాయతీలో 55 కుటుంబాలు టీడీపీలో చేరిక

విశాలాంధ్ర - పలమనేరు : పలమనేరు మండలం పెంగరగుంట పంచాయతీ పరిధిలోని పెంగరగుంట ఇందిరానగర్, తావడపల్లి, గ్రామాలకు చెందిన 55 కుటుంబాల వారు శుక్రవారం మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాలను వేసి ఆయన సాదరంగా ఆహ్వానించారు. తెలుగుదేశం పార్టీలో చేరిన వారిలో పెంగరగుంట వైఎస్ సర్పంచ్ ఈశ్వరి రాము, ఎంపీటీసీ సుబ్రహ్మణ్యం, వార్డు మెంబర్లు పవిత్ర వెంకటేష్, నాగరాజు మరియు తావడపల్లి వాలంటీర్ ధనలక్ష్మితో మరియు పెంగరగుంట, ఇందిరానగర్, ముసలిమడుగు, కోతిగుట్ట గ్రామాలకు చెందిన పలువురున్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి వారికి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే గ్రామ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నాగరాజు రెడ్డి, ప్రధాన కార్యదర్శి గణేష్, నాయకులు జగదీష్ నాయుడు,మల్లి శ్వర్ రెడ్డి, రామచంద్ర,రామామూర్తి నాయుడు, స్వతంత్ర బాబు, జయరామయ్య, నాగరాజు తదితరులు ఉన్నారు.

బీసీల అభివృద్ధి టిడిపితోనే సాధ్యం

వారి అభివృద్ధికై 10 అంశాలతో బీసీ డిక్లరేషన్

- పులివర్తి సుధా రెడ్డి

విశాలాంధ్ర - పాకాల : రాష్ట్రంలో బీసీల అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని చంద్రగిరి నియోజకవర్గ టిడిపి అభ్యర్థి పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధా రెడ్డి తెలిపారు. శుక్రవారం పాకాల మండలంలోని పది పట్లబయలు, మద్దినాయనపల్లి లలో తెలుగు దేశం పార్టీ ఆధ్వర్యంలో జయహో బిసి కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పులివర్తి సుధా రెడ్డి మాట్లాడుతూ . బీసీలు బలహీన వర్గాలు కాదు..బలమైన వర్గాలని చేసి చూపించిన వ్యక్తి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ అని గుర్తు చేశారు. తర్వాత చంద్రబాబు పెద్దఎత్తున బీసీ సోదరులను ప్రోత్సహించారని తెలిపారు. బీసీల అభివృద్ధికి తెలుగు దేశం పార్టీ కట్టుబడి ఉందని చంద్రబాబు, పవన్ కళ్యాణ్ బీసీల అభ్యున్నతికి కోసం 10 అంశాలతో బీసీ డిక్లరేషన్ ను ప్రకటించారని గుర్తు చేశారు. రాష్ట్రంలో టిడిపి జనసేన బిజెపి కూటమి అధికారం చేపట్టిన వెంటనే బీసీలకు 50 సంవత్సరాలకే పెన్షన్ అమలు, పెన్షన్ నెలకు 4000 కి పెంపు, బీసీల కోసం .ప్రత్యేక రక్షణ చట్టం, సామాజిక న్యాయ పరిశీలన కమిటీ ఏర్పాటు చేసి బీసీల హక్కులు కాపాడేలా చర్యలు.,బీసీ సబ్ ప్లాన్ ద్వారా ఐదేళ్లలో లక్షన్నర కోట్లు , .స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లు గతంలో మాదిరిగా 34 శాతానికి పెంపు, బీసీల ఆర్థిక అభివృద్ధి ఉపాధికి ప్రోత్సాహకాలు పునరుద్ధరణ, చట్టపరంగా కులగణన నిర్వహణ, .చంద్రన్న బీమాను పదిలక్షలకు పెంపు ,పెళ్ళికానుకలు లక్షకు పెంపు , శాశ్వత కుల ధృవీకరణ పత్రాలు ,. విద్యా పథకాలు పునరు ద్ధరణ. , బీసీ భవనాలు కమ్యూనిటీ హాల్ ల నిర్మాణాలు ఏడాదిలో పూర్తి వంటిఅంశాలను అమలు చేస్తారని పులివర్తి సుధారెడ్డి తెలిపారు. ఈ వైసీపీ పాలనలో బీసీల సంక్షేమం ఒక బూటకం అని విమర్శించారు. స్థానికసంస్థల్లో 10 శాతం రిజర్వేషన్లు తగ్గించి 16వేల మంది బీసీలకు పదవులు దూరం చేశారన్నారు. 75వేల కోట్ల బీసీ సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించారని ఆరోపించారు. బీసీ నేతలపై ఎస్సీ ఎస్టీ కేసులు పెట్టి వేధించారన్నారు. వైసీపీ ప్రభుత్వం లో అప్పట్లో ఏర్పాటు చేసిన కార్పొరేషన్లన్నింటినీ రద్దు చేసి మళ్లీ అదే పేర్లతో కొత్తగా 56 బీసీ కార్పొరేషన్లకు 56 మంది ఛైర్మన్లు 672 మంది డైరెక్టర్లు ను నియమించి ఉత్సవ విగ్రహాలు చేశారన్నారు. 2020 డిసెంబరు 17వ తేదీన వీరి నియామకం జరిగిందని, బీసీ చైర్మన్లు, డైరెక్టర్లు కూర్చోడానికి కనీసం కుర్చీలు, విధులు నిర్వహించడానికి కార్యాలయాలు లేవని విమర్శించారు.. కావున బీసీ సోదర, సోదరీమణులందరూ ఆలోచించి మరలా బీసీలకు పూర్వ వైభవం రావాలంటే మే 13వ తేదీ జరగనున్న ఎన్నికల్లో సైకిల్ కు గుర్తుకు ఓటు వేసి తెలుగుదేశం పార్టీ కూటమిని గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ నాగరాజ నాయుడు ,ప్రధాన కార్యదర్శి ఫల్గుణ కుమార్, జడ్పిటిసి నంగా పద్మజా రెడ్డి, నాయకులు ఎం వెంకటేష్ ,మదనమోహన్ ,కృష్ణమూర్తి, ఈశ్వర్ చౌదరి ,జే.యం ప్రవీణ్ ,నంగా బాబు రెడ్డి ,కనకరాజ్ ,సావిత్రి ,గౌతమి జనసేన పార్టీ మండల కన్వీనర్ గురునాథ్ మరియు టిడిపి జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షల్లో ఎంజీఎం విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: రాష్ట్ర విద్యాశాఖ శుక్రవారం విడుదల చేసిన పరీక్షల్లో శ్రీకాళహస్తి పట్టణంలోని ఎంజీఎం కళాశాల విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు. ప్రథమ సంవత్సరం ఎంపీసీ విభాగంలో 470కి ఎం.బేబీశ్రీ 464, డి.వాసవి 464,లక్ష్మీ ప్రసన్న 462, తేజశ్రీ 462, జి. తనుశ్రీ 460, కన్నెమడుడు వేదశ్రీ 450 మార్కులు సాధించారు. 460 మార్కులు పైన ఐదు మంది... 450 మార్కులు పైన 25 మంది విద్యార్థులు సాధించారు. ఇక మొదటి సంవత్సరం బైపీసీ విభాగంలో 440కి బిందు వైష్ణవి 431, శ్రీకాళహస్తిలో మొదటి స్థానంలో నిలిచింది. నవీన 425, ఏం.పూజిత 422 మార్కులు సాధించారు. అదేవిధంగా సీఈసీ విభాగంలో 500కి లతిక 468, కే.లోహిత 465, బి.లహరి 462, కే.రాకేష్ 437, షేక్ ఇక్బాల్ 429 ఎ. ఉజ్వల 427 మార్కులు సాధించారు. ఇక ద్వితీయ సంవత్సరం పరీక్షల్లో ఎంపీసీ విభాగంలో 1000కి ఎస్.భార్గవి 988 మార్కులు సాధించి శ్రీకాళహస్తి పట్టణంలో మొదటి స్థానంలో నిలిచింది. ఇక శ్రావణ్ 980, టీ.మానస 979, కె.నందు 978, ఏ.వినయ్ 978, ఈ.జీవన్ కుమార్ 977, డి.చందన 972, కే.సాయి సంతోష్ 971 మార్కులు సాధించారు. అంతేకాకుండా రెండవ సంవత్సరం పరీక్ష ఫలితాల్లో 951 మార్కులు పైన 15 మంది విద్యార్థులు సాధించారు. ద్వితీయ సంవత్సర బైపీసీ విభాగంలో 1000కి డి.ముని చిత్ర 979, సాధించి శ్రీకాళహస్తి పట్టణంలో మొదటి స్థానంలో నిలిచింది. ఎ.హాసిని 977, పి.ఉర్మి 970, ఏ.పతాంజలి 970 మార్కులు సాధించారు. 950 పైన 6 మంది విద్యార్థులు సాధించారు. సీఈసీ విభాగంలో 1000కి నందు 917, షేక్ జామీర్ 906, ఎస్ షానియా 898, షేక్ షాకీర్ 898, ఏ మునీశ్వర్ 884 మార్కులు సాధించారు. అత్యుత్తమ మార్కులు సాధించిన ఎంజీఎం విద్యార్థులను కళాశాల డైరెక్టర్ గుడ్లూరు మయూర్ విద్యార్థుల తల్లిదండ్రుల సమక్షంలో పుష్పగుచ్ఛాన్ని అందించి అభినందనలు తెలియజేశారు. ఇందుకు కృషి చేసిన వారిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ వి.ఎస్ రత్నం, అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాలలో ఎస్. ఎల్. ఎన్ జూనియర్ కళాశాల ప్రభంజనం

విశాలాంధ్ర - కార్వేటినగరం : రాష్ట్ర ప్రభుత్వం సుఖం విడుదల చేసిన ఇంటర్ ఫలితాలలో స్థానిక లక్ష్మీ నరసింహ జూనియర్ కళాశాల విద్యార్థులు విజయకేతానం మోగించారు. మొదటి సంవత్సరం ఎంపీసీలో ఢిల్లీ ఐశ్వర్య 456/470, బద్రీనాథ్ 452/470, మొదటి సంవత్సరం బైపిసి లో హారిక 401/550, అదేవిధంగా మొదటి సంవత్సరం సీఈసీ 569/550, వి.సిద్ధార్థ వర్మ మొదటి స్థానంలో నిలిచారు. రెండవ సంవత్సరం ఇంటర్ ఫలితాలలో ఎంపీసీ 977/1000 ఆర్ చాందిని, బైపీసీలో ఎన్. యువవంజలి 952/1000, మార్కులు సాధించడం జరిగిందని కరస్పాండెంట్ దిలీప్ కుమార్ పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులు సాధించిన పట్ల డైరెక్టర్ పురుషోత్తం వెంకటేశ్వర్లు కళాశాల ప్రిన్సిపాల్ కిషోర్, కళాశాల అధ్యాపకులు హర్షవర్ధనం చేశారు.

కళాశాల టాఫర్‌గా పీ. అపా

విశాలాంధ్ర - కార్వేటినగరం: ఇంటర్మీడియట్ ఫలితాల్లో కళాల టాఫర్గా అకీఫా నిలిచిందని రాజా కుమార రాజా ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ స్వరూప తెలిపారు. శుక్రవారం వెలువడిన ఇంటర్మీడియట్ ఫలితాల వివరాలను ప్రిన్సిపాల్ వెల్లడించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో పీ. ఆకీఫా(బైపీసీ) వెయ్యి మార్కులకు 951 మార్కులు సాధించి కళాశాల టాఫర్గా నిలిచినట్లు పేర్కొన్నారు. అలాగే పీ. లిఖిత ద్వితీయ సంవత్సరం (బైపీసీ) వెయ్యి మార్కులకు 781 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో నిలిచిందన్నారు. అలాగే ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఫలితాల్లో ఆర్.పీ. నరసింహారావు(ఎంపీసీ) మార్కులకు 470 మార్కులకు 420 మార్కులు సాధించి కళాశాలలో మొదటి స్థానంలో నిలిచారని, ఎమ్మెల్టీకి చెందిన ఆర్, వైష్ణవి 500 మార్కులకు 413 మార్కులు సాధించి ద్వితీయస్థానంలోను, జీ.శృతి (సీఈసీ) 500 మార్కులకు 411 మార్కులు సాధించి తృతీయస్థానంలో నిలిచారన్నారు. మొదటి సంవత్సరం 28 శాతం, ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో 45 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు వెల్లడించారు.

ఇంటర్ ఫలితాల్లో మదర్ థెరిసా ప్రభంజనం

విశాలాంధ్ర - గంగవరం : మండలంలోని మదర్ థెరిసా ఇంటర్ విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో ప్రభంజనం సృష్టించారు. ఎంపీసీ సాయి బృంద 465, చేతన 986, బైపీ సీ 433, రేటుశ్రీ 977, సీఈ సి ఫతిమా 481, రజిత 942, ఎంఈసీ గౌశీయా 486, రేష్మిత 937 ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల యాజమాన్యం సురేంద్ర బాబు, రాజేంద్ర రెడ్డి, సునీల్ అభినందనలు తెలిపారు.

ఇంటర్ పరీక్షల్లో కన్నెమడుగు వేదశ్రీ ప్రతిభ

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: రాష్ట్ర విద్యాశాఖ వారు శుక్రవారం విడుదల చేసిన ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సర పరీక్షల్లో ఎంజీఎం కళాశాల విద్యార్థిని కన్నెమడుగు వేదశ్రీ విశేష ప్రతిభ కనబరిచింది. వేదశ్రీ ఎంపీసీ విభాగంలో 470కి 450 మార్కులు సాధించింది. ఈ సందర్భంగా వేదశ్రీకి ఎంజీఎం కళాశాల డైరెక్టరు గుడ్లూరు మయూర్, ప్రిన్సిపాల్ వీఎస్ రత్నం పుష్పగుచ్ఛం అందచేసి అభినందనలు తెలియచేశారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని వారు ఆకాంక్షించారు. కాగా ఇంటర్ లో ఉత్తమ మార్కులు సాధించిన కన్నెమడుగు వేదశ్రీని పలువురు అభినందించారు.

ఇంటర్ ఫలితాలలో కృష్ణారెడ్డి బివికె గ్రూప్ ప్రభంజనం

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : ఇంటర్ ఫలితాలలో కృష్ణారెడ్డి బి.వి.కె. జూనియర్ కళాశాల (గ్రూప్స్ (డాక్టర్స్ మెడికల్ అకాడమి అమరావతి ఐఐటి అకాడమి) ప్రభంజనం సృష్టించిందని ఆ విద్యా సంస్థల చైర్మన్ కృష్ణారెడ్డి తెలిపారు. స్థానిక ఎయిర్ బైపాస్ రోడ్డులోని ఆ విద్యాసంస్థల ప్రాంగణంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం విడుదల చేసిన ఇంటర్మీడియట్ పబ్లిక్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాలలో తిరుపతిలోని కృష్ణారెడ్డి బి వి కె గ్రూప్ (డాక్టర్స్ మెడికల్ అకాడమి అమరావతి ఐఐటి అకాడమీ) విజయదుందుభి మోగించిందని. ఈ విజయాలు సాధించడానికి దోహదపడిన అధ్యాపకులకు, అధ్యాపకేతర సిబ్బందికి, విద్యార్థుల తల్లిదండ్రులకు కళాశాల చైర్మెన్ బి.వి.కృష్ణారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. జూనియర్ బైపీసీలో.పి. శ్రీ లక్ష్మి 434/440,ఎన్.కిరణ్మయి 432,టి. హేమంతి 432,ఎస్.మహమ్మద్ సాదిక్ 431, కె. కావ్య 430, జూనియర్ ఎంపీసీలో ఎం సాయి నికిత 464, సిద్దవటం నందిని 464, బి.భువనేశ్వరి 464, కె జాహ్నవి 464,గూడ లాస్య 464,సీనియర్ ఇంటర్మీడియట్ లో..ఎం . జయని (ఎంపీసీ) 988/1000, బి. రోషిత (బైపీసీ) 986 మార్కులు సాధించారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఆ సంస్థ డైరెక్టర్ పార్థివ్, అధ్యాపకులు అభినందించారు.

విక్రమ్ జూనియర్ కళాశాల విద్యార్థుల విజయభేరి

విశాలాంధ్ర - నాయుడుపేట : ఇంటర్మీడియట్ బోర్డు వెల్లడించిన ఇంటర్మీడియట్ జూనియర్, సీనియర్ ఇంటర్ ఫలితాలలో నాయుడుపేట విక్రం జూనియర్ కళాశాల విద్యార్థులు విజయభేరి మోగించారు. నాయుడుపేట విద్యా చరిత్రలో ఇంప్రూవ్మెంట్ ఫలితాలతో సంబంధం లేకుండా,జూనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగం నందు ఎం.హేమాంత్ కుమార్ 464 మార్కులు సాధించి చరిత్ర సృష్టించాడు. ఎస్ ప్రశాంత్461, ఎస్ కె హాఫీజ 458 మార్కులు సాధించారు బైపిసి విభాగం నందు ఎం కరిష్మ 404, పి దిలీప్ రెడ్డి 399 మార్కులు సాధించారు సీఈసీ విభాగం నందు ఎల్ సుష్మ 401 మార్కులు సాధించారు. ఎం ఇ సి విభాగం నందు షేక్ సమీర్ 450 మార్కులు సాధించారు. సీనియర్ ఇంటర్ ఫలితాలలోను కళాశాల విద్యార్థులు తమ ప్రతిభను కనబరిచారు. సీనియర్ ఎంపీసీ విభాగం నందు షేక్ సుమియా 985 మార్కులతో టౌన్ ఫస్ట్ సాధించగా, సి గిరీషా 980, కే ధనుష్ 962 మార్కులతో తమ సత్తాచాటారు. బైపిసి విభాగం నందు ఎన్ లయశ్రీ 976 మార్కులతో టౌన్ ఫస్ట్ సాధించింది. ఎన్ వోని 950 వరకు మార్కులు సాధించింది. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల యాజమాన్యం ప్రత్యేకంగా అభినందించారు. నాయుడుపేట చరిత్రలో తొలిసారి ఇంగ్లీష్ సబ్జెక్ట్ నందు 97 మార్కులు సాధించిన విద్యార్థి కుమార్ ఎం హేమంత్ కుమార్, ఇంగ్లీష్ అధ్యాపకులు సయ్యద్ జావీద్ ను ప్రత్యేకంగా అభినందించారు. అత్యున్నత ఫలితాలను సాధించిన కళాశాల యాజమాన్యాన్ని, విద్యార్థులను నాయుడుపేట పట్టణంలో గత రెండు సంవత్సరాలుగా పదవతరగతి ఫలితాల్లో ప్రథమస్థానం సాధిస్తూ వస్తున్న,విజన్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ కరస్పాండెంట్ సురేష్ రెడ్డి,వేమ హైస్కూల్ అధినేత పి వేణుగోపాల్ ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులతో కలిసి వారి ఆనందంలో పాలుపంచుకున్నారు. అత్యున్నత ఫలితాలు సాధించిన విద్యార్థులకు నగదు బహుమతులను కళాశాల డైరెక్టర్లు జలదంకి విజయబాబురెడ్డి, ముత్యాల సంఘమిత్ర, కామిరెడ్డి సుబ్బారెడ్డి అందజేశారు.

తెలుగుదేశం నుండి వైసీపీలోకి వలసలు

విశాలాంధ్ర- సూళ్లూరుపేట: తిరుపతి జిల్లా సూళ్లూరుపేట లోని తెలుగుదేశం పార్టీ నుండి వైసీపీ పార్టీలోకి శుక్రవారం వైయస్సార్సీపి నాయకులు వేనాటి రామచంద్రారెడ్డి, సులూరుపేట శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య, వైయస్సార్సీపి యువ నాయకులు వేనాటి సుమంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ మహిళ రాజేశ్వరి, సోక్రటీస్, తో పాటు 60 మంది వైఎస్సార్సీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా రాజేశ్వరి మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి పరిపాలనలో పేద బడుగు బలహీన వర్గాలు కు అనేక పథకాలు ప్రవేశపెట్టి పేద ప్రజల ఆదుకున్న ఏకైక నాయకుడు జగన్మోహన్ రెడ్డి అని ఆయన పరిపాలనచి తెలుగుదేశం పార్టీ నుండి వైసీపీ పార్టీలోకి వచ్చామని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. రాబోవు ఎన్నికల్లో సంజీవన నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని ఆమె ధీమా వ్యక్తం చేశారు. మరలా జగన్ మోహన్ రెడ్డి సీఎం అవుతారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ నాయకులు స్వామి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాళహస్తి అగ్రగామిగా అభివృద్ధి చెందాలంటే

గోపాలన్న పాలన మళ్లీ రావాలి

- ఎన్నికల ప్రచారంలో ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల సుధీర్‌రెడ్డి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : గత ఐదేళ్లుగా ఇబ్బందుల్లో ఉన్న శ్రీకాళహస్తి భవిష్యత్తులో అగ్రగామిగా అభివృద్ధి చెందాలంటే బొజ్జల గోపాలన్న పాలన కావాలన్న భావన ప్రజల్లో ఉందని, అందుకు మనమందరం ఉమ్మడి ప్రభుత్వంకు మద్దతు తెలపాలని, ఉమ్మడి ప్రభుత్వంతో మనందరికి ఉజ్వల భవిష్యత్తు అని ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల సుధీర్‌రెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. శనివారం ఉదయం శ్రీకాళహస్తి పట్టణం లోని 33, 34, 35వ వార్డుల్లో శ్రీకాళహస్తి నియోజకవర్గ టీడీపీ-జనసేన-బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బొజ్జల సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ గత ఐదేళ్లుగా ఇబ్బందుల్లో ఉన్న శ్రీకాళహస్తి భవిష్యత్తులో అగ్రగామిగా అభివృద్ధి చెందాలంటే బొజ్జల గోపాలన్న పాలన కావాలన్న భావన ప్రజల్లో ఉందని తెలిపారు. వైసిపి నాయకుల బెదిరింపులకు వాలంటీర్లు భయపడి రాజీనామాలు చేయొద్దు. ప్రజలకు సేవచేసే వాలంటీర్లు ను ఎట్టి పరిస్థితుల్లోనూ తొలగించం. వాలంటీర్లు యధావిధిగా చంద్రబాబు కొనసాగిస్తారని, వారికి రెట్టింపు జీతాలు పెంచుతామని చంద్ర బాబు హామీ ఇచ్చారని తెలిపారు. మీకు ఏ సమస్య వచ్చినా, కష్టం వచ్చినా నేను అండగా ఉంటా. ఎన్డీఏ కూటమి నుంచి తెలుగుదేశం పార్టీ తరపున శ్రీకాళహస్తి నియోజకవర్గ ఎమ్మెల్యే గా పోటీ చేస్తున్న నన్ను సైకిల్ గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి ఆశీర్వదించండని కోరారు. ప్రచారంలో బీజేపీ - జనసేన నాయకులు కార్యకర్తలతోపాటు పట్టణ అధ్యక్షులు విజయ్ కుమార్, క్లస్టర్ ఇంచార్జి కంఠా రమేష్, మిన్నల్ రవి, అర్ముగం, హరిబాబు, పెటా బాలాజీ,యం యస్ రెడ్డి,దొరబాబు ,ఈశ్వర్ రెడ్డి,వెంకటరమణ, కుమార్, హరి, మణి,ఆనంద్ గౌడ్, మల్లయ్య, దానంజయులు, మురళి, శివారెడ్డి, పురుషోత్తం, బాలాజీ, చిన్న బీజేపీ నాయకులు కండ్రిగ ఉమ, అమర్నాథ్ జనసేన నాయకులు మాధవ మహేష్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇంటర్మీడియట్ ఫలితాలలో సత్తాచాటిన రాయలసీమ జూనియర్ కళాశాల విద్యార్థులు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : శుక్రవారం విడుదలైన ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాల ఫలితాలలో స్థానిక రాయలసీమ జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి మార్కులు సాధించి శ్రీకాళహస్తి పట్టణములో మొదటిస్థానంలో నిలిచి హవా కొనసాగించారు. అన్నిగ్రూపుల యందు రాష్ట్రస్థాయి మార్కులు సాధించిన విద్యార్థులను కళాశాల యాజమాన్యం అభినందించింది. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ కె. సుబ్బరామిరెడ్డి మాట్లాడుతూ బైపిసి గ్రూపు నందు యు. గీతికి 430/400, జి. పద్మశ్రీ 411/440, ఎం.పి.సి. గ్రూపు నందు కె.ఎం. షాహిద్ 460/470, బి. శ్రీను 460/470, సి.ఈ.సి. గ్రూపు నందు జి. నాగేశ్వరి 476/500, ఐ. మునిరెడ్డెమ్మ 470/500 మరియు టి. రేవతి 463/500 మార్కులు సాధించారని తెలిపారు. ద్వితీయ సంవత్సర ఫలితాలలో యం.పి.సి. గ్రూపు నందు ఎస్. హరి 970/1000, బైపీసి గ్రూపు నందు కె. మేఘన 936/1000, సి.ఈ.సి. గ్రూపు నందు ఆర్. కీర్తన 965/1000 మార్కులు సాధించారని చెప్పారు. ఫలితాలు సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు, కళాశాల డైరెక్టర్ కె. సుబ్బరామిరెడ్డి, ప్రిన్సిపాల్ ఎం. జయభారత్‌రెడ్డి, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

ఇంటర్ ఫలితాల్లో... వంశీ జూనియర్ కళాశాల విజయభేరి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాలలో వంశీ జూనియర్ కళాశాల విద్యార్థులు విజయకేతనం ఎగురవేసి ఘన విజయాలను స్వంతం చేసుకున్నారు. ద్వితీయ సంవత్సరం ఎంపిసి విభాగంలో 1000 మార్కులకు గానూ, బి.తనుశ్రీ 981, సివిఎన్.తేజశ్రీ 978, పి.ఉషామాధవి 977, కె.యోగేశ్వర్ 977, వి.దామిని 975, ఎస్.ప్రీతి 975, వై.కస్తూరిపూజిత 974, బి.హేమావతి 974, బి.బాలాజి 973, ఎం.జయశ్రీ 972 సాధించారు. బైపిసి విభాగంలో 1000 మార్కులకు గానూ, ఎస్కె.భాను 971, ఎ.జాహ్నవి 930, ఎస్కె. చరిష్మా 915 సాధించారు. సిఇసి విభాగంలో 1000 మార్కులకు గానూ వి.రామకృష్ణ 845, వై.దిలీప్ 780 సాధించారు. ప్రథమ సంవత్సరం ఎంపిసి విభాగంలో 470 మార్కులకు గానూ కె.శివ 462, జి.కృష్ణప్రియ 460, బి.ఆకాష్ 459, సి.సంధ్య 458, ఎన్.దీపిక 456, ఎం.సంజన 456, కె.మునికోమల దేవి 453, బి.హేమప్రియ 453, వి. శ్రీ భావజ్ఞశివాని 450, ఎం.పావని 450, ఎస్కె. అఫ్సర్ హసన్ బాను 450, బైపిసి విభాగంలో 440 మార్కులకు గానూ ఎస్.మంజులా దేవి 418, కె.పూజిత 405, సిఇసి విభాగంలో 500 మార్కులకు గానూ ఎస్కె.ఆసిఫా 471, ఎం.బి.వర్ష 452 మార్కులు సాధించారు. ఉత్తమ శ్రేణి ఫలితాలను సాధించిన విద్యార్థులను, అధ్యాపక,అధ్యాపకేతర బృందం మరియు కరెస్పాండెంట్ టి.రవీంద్ర ప్రసాద్, ప్రిన్సిపాల్ వి.శ్రీకాంత్ శర్మ అభినందించారు.

ఇంటర్ ఫలితాలలో తిరుపతి "రామ్ అకాడమీ" విజయ బేరి

విశాలాంధ్ర -తిరుపతి: నేడు ఇంటర్ బోర్డు విడుదల చేసిన ఇంటర్ ప్రథమ మరియు ద్వితీయ సంవత్సరము పరీక్షా ఫలితాలలో తిరుపతి రామ్ అకాడెమి విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలను సాధించినట్లు అకాడమీ బ్రాంచ్ హెడ్ మధుసూదన్ తెలిపారు. ఈ సందర్భంగా సీనియర్ అధ్యాపక,అధ్యాపకేతర బృందమును అభినందించారు.రామ్ అకాడమీ ఉత్తమ ప్రణాళిక, అత్యుత్తమ విద్య బోధన అనుసరించి ఉత్తమ ఫలితాలు సాధిస్తోందని బ్రాంచ్ హెడ్ మధుసూదన్ తెలిపారు. సీనియర్ ఇంటర్ ఫలితాలలో బైపీసీ లో 940 మార్కులకు పైగా ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులు జగన్, సుష్మ, ప్రదీప్ పటేల్, యూజద్ బాషా, ప్రశాంత్, జాహ్నవి. జూనియర్ ఇంటర్ 96 8196 లో 420 పైగా మార్కులుసాధించిన విద్యార్థులు ప్రణమ్య, చరణ్ కార్తికేయ, గిరిప్రశాంత్, దిలీప్ కుమార్, లహరి. జూనియర్ఇంటర్‌లో 94 %, సీనియర్ ఇంటర్లో 92 % ఉత్తీర్ణులైనట్లు బ్రాంచ్ హెడ్ - మధుసూదన్ తెలిపారు.తక్కువ మంది విద్యార్థులతో అత్యుత్తమ ఫలితాలు సాధించినట్లు అకాడెమి చైర్మన్-1/5గ, 690 - మధుసూదన్, డైరెక్టర్- నూకల శ్రీహరి ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు. అధ్యాపక అధ్యాపకేతర బృందానికి, తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఇంటర్ ఫలితాలలో సి వి ఎస్ ఆర్ విద్యార్థుల ప్రభంజనం

విశాలాంధ - చిట్టమూరు : ఇంటర్ ఫలితాల్లో మల్లం చిల్లకూరు వెంకట సుబ్బారెడ్డి జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. కళాశాలను ప్రారంభించినప్పటి నుంచి ప్రతి ఏటా వస్తున్న అద్భుత ఫలితాలు పరంపరను మరోసారి కొనసాగించారు.ఈ క్రమంలోనే శుక్రవారం ప్రకటించిన ఇంటర్ ఫలితాలలో అత్యుత్తమ ఫలితాలు సాధించి విద్యార్థులు కళాశాలకు ఖ్యాతిని తీసుకొచ్చారు.మొదటి సంవత్సరం బైపీసీలో 400 మార్కులు సాధించి హరిక మండల ఫస్ట్ గా నిలవగా మణికంఠ 387,అంజలి 374,సాధించగా ఎంపీసీలో సూర్య తేజ 457,నితీష్ రాజు 453,వినీల 449,స్ఫూర్తి 448 సాధించగా సిఈసీ లో నాగచైతన్య 402, మహాలక్ష్మి 332,మార్కులు చొప్పున సాధించారు. ద్వితీయ సంవత్సరం బైపీసీ విభాగంలో ప్రవలిక 551,అనిల్ 920 సాధించగా ఎంపీసీ విభాగంలో హాసిన్నా 957,శ్రీనివాసులు 926, జయంత్ 926 అత్యధిక మార్కులు సాధించగా సిఈసిలో భార్గవి 869,రాజేశ్వరి 834 మార్కులతో ప్రభంజనం సృష్టించారు.మొత్తం ప్రథమ సంవత్సరం పరీక్షలకు కళాశాల నుండి 100 మంది విద్యార్థులకు గాను 93.67%తో 96 మంది ఉత్తీర్ణుల య్యారు. ద్వితీయ సంవత్సరంలో 54 మంది విద్యార్థులకు గాను 98.11% శాతంతో 51 మంది ఉత్తీర్ణత సాధించారు.అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల యాజమాన్యం చిల్లకూరు చంద్రశేఖర్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ బాబు తదితర అధ్యాపకులు అభినందించారు.

తెలుగుదేశం పార్టీలో బిసిలకు సముచిత స్థానం

: తిరుమల రెడ్డి

విశాలాంధ్ర- రామచంద్రాపురం : తెలుగుదేశం దేశం పార్టీలో బడుగు బల హీన వర్గాలకు సముచిత స్థానం ఉందని మండల పార్టీ అధ్యక్షుడు అన్నారు బీసీలే తెలుగుదేశం పార్టీకి వెన్నుముక అని చంద్రగిరి నియోజ కవర్గం తెలుగుదేశం పార్టీ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని పద్మావళ్ళీపురం గ్రామంలో ఘనంగా జయహెూ బిసి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథు లుగా చేకూరి జనార్దన్ చౌదరి, చిన్నబాబు, ఉమాపతి నాయుడు, హాజరయ్యారు. ముందుగా స్థానిక బిసి నాయుకులకు జీవరత్నం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు అనంతరం వారు మాట్లాడుతూ మాట్లాడుతూ బీసీ అంటేనే ఒక భరోసా, బీసీ అంటేనే ఒక బాధ్యత, బీసీ అంటే ఒక భవిష్యత్ అని పేర్కొన్నారు. బీసీలు బలహీన వర్గాలు కాదు..బలమైన వర్గాలని చేసి చూపించిన వ్యక్తి అన్న ఎన్టీఆర్ అని గుర్తు చేశారు. తర్వాత చంద్రబాబు పెద్దఎత్తున బీసీ సోదరులను ప్రోత్సహించారని తెలిపారు.టీడీపీ- జనసేన పార్టీల అధినేతలు చంద్రబాబు, పవన్ కళ్యాణ్ బీసీల అభ్యున్నతికి కోసం 10 అంశాలతో బీసీ డిక్లరేషన్ ను ప్రకటించారని గుర్తు చేశారు. 10, అంశాలను బీసీ డిక్లరేషన్ లో పొందుపరిచారని ఈ వైసీపీ పాలనలో బీసీల సంక్షేమం ఒక బూటకమని .స్థానికసంస్థల్లో 10 శాతం రిజర్వేషన్లు తగ్గించి 16వేల మంది బీసీలకు పదవులు దూరం చేశారన్నారు. 75వేల కోట్ల బీసీ సబ్ ప్లాన్ నిధులు దారిమళ్లించారని ఆరోపించారు. మత్స్యకార సోదరులను కూడా మోసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ నేతలపై ఎస్సీ ఎస్టీ కేసులు పెట్టి వేధించారన్నారు కాంగ్రెస్ హయాం లో ఫెడరేషన్లు ప్రారంభిస్తే... రాష్ట్ర విభజన తర్వాత చంద్రబాబు ప్రభుత్వం నిధులు కేటాయించడంతో పాటు ఫెడరేషన్లు, కార్పొరేషన్ల కు చైర్మన్లను నియమించిందని ఆయన అన్నారు. గతంలో ఎప్పుడూ కేటాయించని తరగతులకు ఆ బడ్జెట్‌లో ప్రత్యేక స్థానమిచ్చిందని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఉన్న 137 బీసీ కులాలను గుర్తించి ప్రతి కులానికీ చెందిన పేదలకు లబ్ధి కలిగేలా చర్యలు చంద్రబాబు చర్యలు తీసుకున్నారని తెలిపారు. వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత పరిస్థితి మారిపోయింది. అప్పట్లో ఏర్పాటు చేసిన కార్పొరేషన్లన్నింటినీ రద్దు చేసి మళ్లీ అదే పేర్లతో కొత్తగా 56 బీసీ కార్పొరేషన్లకు 56 మంది ఛైర్మన్లు 672 మంది డైరెక్టర్లు ను నియమించి ఉత్సవ విగ్రహాలు చేశారని మదనపడ్డారు.. 2020 డిసెంబరు 17వ తేదీన వీరి నియామకం జరిగిందని, బీసీ చైర్మన్లు, డైరెక్టర్లు కూర్చోడానికి కనీసం కుర్చీలు, విధులు నిర్వహించడానికి కార్యాలయాలు లేవని వైసీపీ ప్రభు త్వ వైఫల్యాన్ని ఎండగట్టారు. ఈ కార్యక్రమంలో కొట్టే నరసింహా రెడ్డి, మధుసూదన్ రెడ్డి, సుబ్రహ్మణ్యం యాదవ్, ముచ్చేలి డిల్లీ నాథ్ రెడ్డి, కొట్టే ధనుంజయ రెడ్డి,బొడుగు వాసు యాదవ్, మోహన్ యా దవ్,పూజారి జానకి రాం మురళి, నాగ రాజు,ఈ రవీంద్ర బాబు, హరి బాబు, చంద్రబాబు యాదవ్,గురుప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తడ కండ్రిగ పంచాయతీలో అటకెక్కిన పారిశుధ్యం

విశాలాంధ్ర - తడ :మండలం లోని తడ కండ్రిగ పంచాయతీలో పారి శుధ్యం అటుకెక్కిం దంటూ గ్రామస్తులు వాపోతున్నారు. గ్రామంలో గత కొద్ది నెలలుగా మురికి కాలువలు శుభ్రం చేయడం లేదని కాలువలు శుభ్రం చేయకపోవడంతో పందులు, దోమల బెడద ఎక్కువగా ఉందని రోగాలతో ఇబ్బంది పడవలసి వస్తుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత సంవత్సరం తడ కండ్రిగ ఎలిమెం టరీ స్కూల్ వీధిలో సుమారు 10లక్షల రూపాయల వ్యయం తో హౌసింగ్ బోర్డ్ కాలనీ నుండి ఎలిమెంటరీ స్కూల్ విధి గుండా తడ బజారు కూడలి వరకు సైడు కాలువ త్రవ్వారు గాని ఇప్పటి వరకు ఒక్క సారి కూడా కాలువలోని చెత్తను తొలగించ లేదు మురుగు నీరు చేరి కాలువ దుర్వాసన వెదజల్లు తోంది. కాలువలోని మురుగు నీటి వల్ల దుర్వాసనతో పాటు దుర్గంధం వెదజల్లుతూ దోమల విడిది కేంద్రంగా ఈ కాలువ వుంది అనటం లో తప్పులేదు కాలువలో పేరుకు పోయిన చెత్త చెదారం వల్ల మురుగు నీరు కాలువలో నిల్వ ఉండడం తో ఆ వీధిలో నివసించే ప్రజలు దోమల బెడదకు బెంబేలెత్తి పోతున్నారు ఇప్పటికైనా పంచాయతీ అధికారులు కాలువ లో చెత్తను తొలగించాలనీ పారిశుధ్యం శుభ్రతపై వెంటనే అధికారులు స్పం దించి కాలువలు శుభ్రం చేయాలని దోమల నియంత్రణ కోసం దోమల నివారణ మందులను స్ప్రే చేయాలని స్థానికులు కోరుతున్నారు.

బీసీలంటే సొసైటీకి వెన్నెముకలాంటివారు

- కూటమి నాయకులు

విశాలాంధ్ర - చంద్రగిరి: బిసి కులస్తులంటే బ్యాక్ వోర్డ్ కులస్తులు కాదని బ్యాక్ బోన్ కులస్తులని కూటమి నాయకులు అన్నారు. శుక్రవారం చంద్రగిరి ఎంఎస్ఆర్ కళ్యాణమండపం, తొండవాడ గ్రామాలలో తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి జయహెూ బీసీ కార్యక్రమాన్ని నిర్వ హించారు. గతంలో చంద్రగిరిలో రత్నాలు రాశులుగా పోసి అమ్మేవారని ప్రస్తుతం గంజాయి పొట్లాలు విచ్చలవిడిగా దొరుకుతు న్నాయని తెలిపారు. ఈ సందర్భంగా కూటమి చిత్తూరు పార్లమెంటు నియోజక వర్గం అభ్యర్థి ప్రసాదరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలపై ఏ స్థాయిలోనైనా తాను చర్చకు సిద్ధమనీ అధికార పార్టీ సిద్ధమా అంటూ సవాల్ విసిరారు. టిడిపి, బిజెపి, జనసేన ఆధ్వర్యంలో చంద్రగిరి, తొండవాడలో శుక్రవారం జయహెూ బిసి కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. స్థానికంగా ఏ వీధి ఎక్కడ వున్నది తెలియని వ్యక్తికి ఓటు వేయడమా అంటున్న వైసిపి నాయకులకు గల్లీ నుండి ఢిల్లీ ఆపై అంతర్జాతీయ స్థాయి వరకు ఏ అంశంపై అయినా చర్చకు తాను సిద్ధమని మీరు సిద్ధమా అంటూ నిలదీశారు. తాను ఏ సమస్య పరిష్కారానికి అయినా తీసుకోవాల్సిన చర్యలపై చర్చించేందుకు సిద్ధమని అన్నారు. అయితే ఇక్కడే పుట్టి పెరిగిన మీరు స్థానికంగా అవగాహన కలిగివున్నప్పటికీ ఏమి చేశారంటూ నిలదీశారు. వెనుకబడిన వర్గాలకు ఈ ప్రభుత్వం ఏమీ చేయలేదన్నారు. సమర్థత కలిగిన నాయకత్వం చంద్ర బాబు నాయుడుకే దక్కుతుందన్నారు. మహిళల్లో ఆర్థిక స్వావలంభనకు కృషి చేసిన చంద్రబాబు డ్వాక్రా గ్రూపులను తీసుకువచ్చి నట్లు తెలిపారు. చంద్రబాబు నాయకత్వంలో ప్రభుత్వం ఏర్పాటు చేయ డంతోనే ప్రపంచ వ్యాప్తంగాగల ప్రముఖ కంపెనీలు క్యూ కడతాయ న్నారు. తద్వారా రాష్ట్రం ఆర్థికంగా బలోపేతం కావడం, యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు మెరుగుపడటం జరుగుతుందన్నారు. రాష్ట్ర రాజధాని అమరావతి మాత్ర ˊమేననీ, ఇది చంద్రబాబుతోనే సాకారం రాగలదన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పల్లినేని సుబ్రమణ్యం నాయుడు, గౌస్ బాషా, సింగు సుధా, ఈశ్వరవాక శివ కోటేశ్వర్ రెడ్డి, ముడిపల్లి సురేష్ రెడ్డి, సక్కూరి ధనంజయ రెడ్డి, జనసేన నాయకులు దేవర మనోహర్, తపసి మురళి రెడ్డి, వాక మురళి, ఏజి పల్లి బాల, పులికంటి మోహన్ రెడ్డి, ఉమాపతి రెడ్డి, గిరిధర్ రెడ్డి, మేడసాని వురుపోత్తం నాయుడు, మేడసాని అన్నపూర్ణ, సుబ్బమ్మ, మన్సూర్, తదితరులు పాల్గొన్నారు.

స్థానిక దళిత నిరుద్యోగ యువతకు అన్యాయం

బస్టాండ్ ఆవరణలోని షాపింగ్ కాంప్లెక్స్ లో ఒకే వ్యక్తి తిష్ట

విశాలాంధ్ర - చంద్రగిరి: చంద్రగిరి బస్టాండ్ ఆవరణలోని షాపింగ్ కాంప్లెక్స్ లో సుధీర్ఘంగా ఒకే దళిత వ్యక్తి తిష్టవేయడంతో అర్హులైన స్థానిక దళిత నిరుద్యోగ యువత అయిన మాకు తీవ్ర అన్యాయం జరుగుతున్నదని స్థానిక దళిత నిరుద్యోగ యువత ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చంద్రగిరి బస్టాండ్ ఆవరణలో ఆర్ టి సి యాజమాన్యం కమర్షియల్ షాపింగ్ లో నిర్వహణ కోసం టెండర్లు నిర్వహించి అత్యధిక బిడ్ దక్కించుకున్న గుత్తేదారు నిర్దేశించిన ప్రాంతంలో నిర్దేశిత చ.అ మేరకు దుఖాణాలు ఏర్పాటు చేసుకొని వ్యాపార లావాదేవీలు నిర్వహిస్తుంటారు. డిపో ఏర్పాటు మొదట్లో మీడియా ముసుగులో ఓ వ్యక్తి టెండర్ దక్కించుకుని గుత్తేదారుగా సుధీర్ఘ కాలంగా తిష్ట వేసి దుకాణాలు ఏర్పాటు చేసి వాటిని బాడుగకు ఇచ్చి సాలుసరి వేలాది రూపాయలు బాడుగలు వసూలు చేసుకొంటూ పబ్బం గడుపు కొంటున్నారు. ఆర్ టి సి యాజమాన్యం కేటాయించిన చదరపు అడుగుల మేర కాకుండా వారికి ఇష్టం వచ్చినన్ని దుఖాణాలు ఏర్పాటు చేసుకొని వేలం పాట నిబంధనలు అతిక్రమిస్తున్నప్పటికీ అధికారులు ఏనాడూ ఈ విషయంగా తనిఖీలు చేసిన దాఖలాలు కనిపించలేదు. దీంతో అధికారులు కు గుత్తేదారు కు లోప భూయిష్టమైన అనధికార ఒప్పందం ఏవో ఉంటున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇదిలా ఉండగా ప్రతి ఏటా నిర్వహించే వేలం పాట ఎప్పుడు నిర్వహిస్తారో తెలియకపోవడం తో స్థానిక దళిత నిరోద్యోగ యువత వేలం పాటలో పాల్గొనలేక తీవ్ర అన్యాయానికి గురవుతున్నామని వాపోతున్నారు. ఒక వేళ తెలిసి ఒకరిద్దరు టెండర్ వేయడానికి వెళ్ళినా వారిని అడ్డుకొని భయభ్రాంతులకు గురి చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. స్థానిక దళిత నిరుద్యోగ యువత ఉపాధి లేక కలప కటింగు, తాపీ మేస్త్రి, భవన నిర్మాణ కూలీలు, ఉపాధి హామీ కూలీలు, ఆటో డ్రైవర్లుగా పనిచేసుకుంటూ జీవనం సాగిస్తున్నప్పటికీ మరి కొంతమంది ఈ రంగాలలో ఇమడలేక దినసరి కూలీలుగా సైతం అవకాశం దొరకక మత్తు పదార్థాలు, మద్యానికి అలవాటు పడి కుటుంబాలకు భారంగా మారుతున్నారు. ఈ ఏడాది వేలం ప్రకటన కేవలం దిన పత్రికలకే పరిమితం కాకుండా సదరు నకలు కాఫీని స్థానిక కమర్షియల్ షాపింగ్ గోడలకు అంటించి స్థానిక దళిత నిరుద్యోగ యువత వేలం పాటలో పాల్గొనే విధంగా చర్యలు తీసుకుని న్యాయం చేయవలసిందిగా వారు డిమాండ్ చేస్తున్నారు. ప్రత్యేకించి సదరు షాపులు బస్టాండ్ ముందర ఏర్పాటు చేయటంతో టౌన్ బస్సులు బస్టాండ్ లోపలికి వెళ్ళలేక డ్రైవరు లు తీవ్రంగా యిబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎవరు టెండర్ దక్కించుకున్నా సదరు షాపింగ్ గదులు రోడ్డుకు ముందర కాకుండా ఉత్తర, దక్షిణ వైపుల ఏర్పాటు చేసుకొనేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ప్రస్తుత గుత్తేదారు కాల పరిమితి ఎప్పటి నుండి ఎప్పటి వరకు ఉంటున్నది తెలియని పరిస్థితిలో స్థానిక దళిత నిరుద్యోగ యువత ఎదురు చూస్తున్నారు.

మాజీ ఎమ్మెల్యే రామకృష్ణ 18వ వార్డులో ప్రచారం

విశాలాంధ్ర- వెంకటగిరి: వెంకటగిరి పట్టణంలోని 18వ వార్డ్, పోలేరమ్మ గుడి విధీ, ఆంజనేయ గుడి విధీ, మార్కెట్ విధీల నందు ఇంటింటికి ఎన్నికల ప్రచారం కొనసా గించిన మాజీ శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ మరియు పట్టణ తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీల శ్రేణులు.బాలయపల్లి మండలం వెంగమాం బపురం గ్రామపంచాయతీ లోని 10 కుటుంబాల వారు మాజీ శాసనసభ సభ్యులు వెంకటగిరి ఇంచార్జ్ వర్యులు కురుగొండ్ల రామకృష్ణ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరార ఈ కార్యక్రమంలోమాజీ %రావీజ% చైర్మన్ సీసీ నాయుడు పంచాయతీలోని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

జిఎన్ఆర్ ఆధ్వర్యంలో సిద్దవరం టిడిపిలో విస్తృత ప్రచారం

విశాలాంధ్ర - వెంకటగిరి: వెంకటగిరి రూరల్ మండలములోని సిద్దవరం గ్రామ పంచాయితీ లో హరిజన కాలనీ నందు మహిళలతో రచ్చ బండ కార్యక్రమం నిర్వహించి, అనంతరం గ్రామములో ఇంటింటికి వెల్లి సైకిల్ గుర్తుపై ఓటువేసి తెలుగుదేశం అభ్యర్థిగా పోటీచేస్తున్న నన్ను ఎమ్మెల్యేగా, ఎంపీగా పోటీచేస్తున్న వరప్రసాద్ కి కమలం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరుతున్న నియోజకవర్గ శాసన సభ అభ్యర్థి కురుగొండ్ల లక్ష్మి సాయిప్రియ మరియు రాష్ట్ర కార్యదర్శి క్లస్టర్ ఇంచార్జీ గంగోడు నాగేశ్వరరావు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, పార్లమెంట్ నాయకులు, యూనిట్ ఇంఛార్జీలు, మండల కమిటీ నాయకులు, యువత నాయకులు, స్థానిక పంచాయితీ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

ప్రతి గడపలో చెవిరెడ్డి లక్ష్మికి అపూర్వ ఆదరణ

విశాలాంధ్ర - చంద్రగిరి: ప్రతి గడపలో అపూర్వ ఆదరణ మంగళ హారతులు సన్మానాలు సత్కారాలు చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని మీ బిడ్డ బిడ్డలా ఆదరించండి అంటూ ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మి చంద్రగిరి పట్టణ వాసులకు విజ్ఞప్తి ఇచ్చారు. చంద్రగిరి మండలం చంద్రగిరి పట్టణంలోని దాసరి వీధి, బజారు వీధి, శ్రీనివాస శెట్టి వీధి, భవానినగర్ లో "మీతోనే మీ మోహిత్ " కార్యక్రమాన్ని చెవిరెడ్డి లక్ష్మీ శుక్రవారం నిర్వహించారు. ఆమెకు స్థానికులు అపూర్వ స్వాగతం పలికి ప్రతి ఇంటా హారతి పట్టి ఆత్మీయతను పంచారు. గత ఐదేళ్లుగా జగనన్న పాలనలో లబ్ధి పొందిన ప్రతి ఒక్కరూ మే 13న జరిగే పోలింగ్ లో ఫ్యాను గుర్తుపై ఓటు వేసి కృతజ్ఞత చూపించాలని చెవిరెడ్డి లక్ష్మి విజ్ఞప్తి చేశారు. చంద్రగిరి ఎమ్మెల్యేగా చెవిరెడ్డి గత పదేళ్లుగా చేసిన మేలును గుర్తు చేస్తూ ఆయన బిడ్డను గెలిపించాలని కోరారు. చంద్రగిరి చరిత్రలో ఎన్నడూ లేని విధంగా పల్లెల్లో అభి వృద్ధి పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు జరిగిన అభివృద్ధి యదా విధిగా కొనసాగాలంటే మోహిత్ కు ఒక్క అవకాశం ఇవ్వాలన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆరవ వార్డులో విస్తృత ప్రచారం నిర్వహించిన లక్ష్మీ సాయి ప్రియ

విశాలాంధ్ర - వెంకటగిరి : వెంకటగిరి పట్టణం, 6వ వార్డులోని ఎన్టీఆర్ కాలనీ నందు ముమ్మరంగా ప్రజలతో మమేకం అవుతూ ఎన్నికల ప్రచారం కొనసాగించిన ఎమ్మెల్యే అభ్యర్థి లక్ష్మీ సాయి ప్రియ చేనేత కార్మికులు ఎక్కువగా నివాసముంటున్న ఈ వార్డులో చేనేతల సమస్యలపై గతంలో ఈ వార్డు అభివృద్ధికై ప్రత్యేకమైన నిధులు విడుదల చేయించిన చంద్రబాబు అభివృద్ధి చెందించారని టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే చేనేత కార్మికుల ప్రతి సమస్యను తీరుస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో పట్టణాధ్యక్షుడు శ్రీరామదాసు గంగాధర్ సతలిగ్రీ ప్రసాద్ జనసేన ఉమ్మడి జిల్లాల నియోజకవర్గం ఇంచార్జ్ గూడూరు వెంకటేశ్వర్లు మల్లారం బాబు సుధాకర్ మరియు తెలుగుదేశం, జనసేన, బీజేపీ శ్రేణులు.

కౌన్సిలర్ వహీదా ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం

విశాలాంధ్ర - వెంకటగిరి : వెంకటగిరి మున్సిపాలిటీ 19 వ వార్డులో రెండవ రోజు ఇంటింట ప్రచారాన్ని ప్రారంభించిన వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి షేక్ యస్ దాని భాష 19వ వార్డు కౌన్సిలర్ శ్రీమతి షేక్ వహీదా యస్ దాని రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డి వెంకటగిరి ఎమ్మెల్యే గా నేదురు మల్లి రామ్ కుమార్ రెడ్డి తిరుపతి ఎంపీగా మద్దెల గురుమూర్తిఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఇంటింట తిరిగి ప్రచారం నిర్వహించారు ఈ కార్యక్రమములో వైఎస్ఆర్సిపి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

తెలుగుదేశం పార్టీ నుంచి వైస్సార్సీపీలోకి చేరికలు

విశాలాంధ్ర - వెంకటగిరి : వెంకటగిరి నియోజకవర్గ వైస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి "శ్రీ నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి"ఆదేశాల మేరకు డక్కిలి మండలం కె వి పల్లి గ్రామ "సర్పంచ్ లక్ష్మి నారాయణ" ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, యువత మరియు వెంకటగిరి మునిసిపాలిటీ బీసీ కాలనీకి చెందిన బీసీ నాయకులు శ్రీనివాసులు ?తెలుగుదేశం పార్టీని వీడి "డాక్టర్ మస్తాన్ యాదవ్" సమక్షంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.

టిడిపిలో చేరిన కోఆప్షన్ సభ్యురాలు

విశాలాంధ్ర –చిత్తూరు : చిత్తూరు నగరపాలక సంస్థ కోఆప్షన్ సభ్యురాలు నళిని తిరు కుమరన్ వైసీపీకి రాజీనామా చేసి శుక్రవారం తెలుగుదేశం పార్టీలో చేరారు.మాజీ ఎమ్మెల్యే సీకే బాబు చిత్తూరు అసెంబ్లీ టిడిపి అభ్యర్థి గురజాల జగన్మోహన్, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు ఆధ్వర్యంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు.వైసిపి విధానాలు నచ్చకనే పార్టీకి రాజీనామా చేసినట్లు తెలిపారు చిత్తూరులో తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం తన వంతు కృషి చేస్తానన్న నళిని తిరుకుమరన్ కుటుంబం సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా నగరంలోని దొడ్డిపల్లిలో 50 కుటుంబాలు టిడిపిలోకి త్వరలో వైసిపి నుండి టిడిపి పార్టీలో చేరిన వారికి మాజీ ఎమ్మెల్యే సీకే బాబు, మాజీ ఎమ్మెల్యే దొరబాబు కండవాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మొదలియార్ సంఘం సీనియర్ నేత సీఎంటి త్యాగరాజన్, సీనియర్ నేతలు చంద్రప్రకాశ్, బాలాజీ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ సర్వేయర్‌లకు ప్రశంశలు

విశాలాంధ్ర–వెదురుకుప్పం:జాతీయ సర్వే దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామ సచివాలయాల్లో గ్రామీణ సర్వేయర్ లు విధి నిర్వహణ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి జిల్లా ఉన్నతాధికార యంత్రాంగం ప్రశంశపత్రాలు అందించారు.ఇందులో భాగంగా వెదురుకుప్పం మండలంలోని మాంబేడు సచివాలయ సర్వేయర్ అనూష, బ్రాహ్మణ పల్లి సచివాలయ సర్వేయర్ అఖిల కు జిల్లా సర్వే మరియు భూమి రికార్డుల అధికారి గౌస్ భాషా ప్రశంశపత్రాలు అందుకున్నారు.ఈ నేపథ్యంలో సహచర ఉద్యోగులు,అధికారులు అభినందనలు తెలియజేశారు.

నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలిపించుకుందాం

విశాలాంధ్ర – వెంకటగిరి : రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించుకుం దామని ఒకటో వార్డ్ కౌన్సిలర్ పేర్నేటి సుబ్బారావు తెలిపారు. శుక్రవారం వెంకటగిరి మున్సిపాలిటీ ఒకటో వార్డులో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంటింట ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నేతలు రాయపాటి శివకుమార్, మేకల శ్రీనివాసులు, నల్ల మేకల నాగరాజు, మేకల పెద్ద వెంకటయ్య, మేకల లోకనాథం, కలపాటి సాయి తేజ, హరి, గౌరీ, పెంచలయ్య, ఈరి శివకుమార్, వెంకటేష్, బి నాగరాజు, కే కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

వేరుశెనగ సాగు లాభదాయకం: ఏడిఏ

విశాలాంధ్ర – దొరవారి సత్రం : వేరుశెనగ పంటలు సాగు చేసుకోవడం ద్వారా అధిక లాభాలను పొందవచ్చని సూళ్లూరుపేట సహాయ సంచాలకులు అనిత అన్నారు. శుక్రవారం దొరవారిసత్రం మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో రైతులు వేసిన వరి పంటలను ఏడిఏ అనిత సందర్శించారు. అనంతరం ఏడిఏ అనిత మాట్లాడుతూ గుజరాత్ 24 రకాలు ఎకరాకు 60 నుండి 70 బస్తాల దిగుబడి అవుతున్నాయని ఈ రకాలు తెగులు తట్టుకొని మంచి దిగుబడి అందిస్తున్నాయని ఆమె తెలిపారు. సుమారు కొత్తపల్లి గ్రామంలో 120 ఎకరాలు వేరుశనగ సాగు గుజరాత్ 24 వేసి మంచి లాభాలు పొందాలనారు. అదేవిధంగా మండలంలో వేరుశనగ వేసే రైతులు ఈ రకాలను వేసి మంచి లాభాలను ఆర్జించాలని ఆమె కోరారు. వీరితోపాటువీరితోపాటువీరితోపాటు మండల వ్యవసాయ అధికారి జ్యోతిర్మయ్, ఎం పిఈ ఓ గ్రేసు ఉన్నారు.

కొత్తపల్లి లోనే విత్తనాలు అందిస్తామంటున్న రైతులు

కొత్తపల్లి గ్రామంలోని గుజరాత్ 24 రకం వేరుశనగ విత్తనాలను అందిస్తామని ఆ గ్రామానికి చెందిన రైతులు తెలిపారు. మా గ్రామంలో విత్తనాల కోసమే ప్రత్యేకంగా పొలాల్లో వేసి నాణ్య మైన విత్తనాల్ని తయారు చేస్తున్నామని రైతుల పేర్కొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం : డీఈ

విశాలాంధ్ర – గూడూరు : గూడూరు పట్టణం, రూరల్ మండలంలో శనివారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకూ విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగనుందని ఆశాఖ డీఈ ఎల్. ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. 132 కేవీ సబ్ స్టేషన్ మరమత్తులు, 33కేవీ పవర్ గ్రిడ్ ఫీడర్ క్రింద ట్రీ కట్టింగ్ తో విద్యుత్ సరఫరా అంతరాయం కలుగుతుందన్నారు. గూడూరు ప్రజలు సహకరించాలని కోరారు. అత్యవసర సర్వీసులు వారు తగు ప్రత్యామ్నాయం చూసుకోవాలన్నారు.

వాలంటరీగా కంటే జగనన్న సైనికులుగా పనిచేస్తాం

విశాలాంధ్ర – చంద్రగిరి: పది మందికి సాయం చేయలన్న ఆలోచన ఎంత మందికి వచ్చిన అలా చేసే అవకాశం కొంత మందికి మాత్రమే వస్తుంద జగనన్న అధికారంలోకి రాగానే మా అందరికీ అలాంటి అవకాశమే ఇచ్చారు జగనన్న ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను పేద ప్రజలకు అందిస్తూ ఎంతో మంది పెద్దల దీవెనలు పొందిన తమకు ఎన్నికల నిబంధనలు అడ్డంపెట్టి దూరం చేయడాన్ని జీర్ణించుకోలేక పోతున్నాం.. ఇకపై వాలంటీర్లుగా కంటే జగనన్న సైనికులుగా పనిచేసి తమకు వాలంటరీ ఉద్యోగం ఇచ్చిన జగనన్నను ముఖ్యమంత్రిని చేస్తామంటూ పలువురు వాలంటీర్లు తమ పదవులకు రాజీనామా చేశారు. చంద్రగిరి పట్టణం ఒకటవ సచివాలయ పరిధిలోని 23 మంది వాలంటీర్లకు గాను 22 మంది వాలంటీర్లు శుక్రవారం రాజీనామా చేశారు. ఆ ఒక్కరు అందుబాటులో లేకపోవడంతో శనివారం రాజీనామా చేస్తారని సహచర వాలంటీర్లు చెబుతున్నారు. వాలంటీర్లందరూ తమ రాజీనామా పత్రాన్ని ఎంపీడీవో సూర్య సాయికి అందజేసి తమ రాజీనామాలను వెంటనే ఆమోదించాలని కోరారు. అనంతరం చంద్రగిరి దాసరి వీధిలో ప్రచారంలో ఉన్న ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మిని 22 మంది వాలంటీర్లు కలిశారు. రాజీనామా చేసిన వాలంటీర్లు అందరూ వారి పరిధిలో ఉన్న ప్రతి ఒక్కరిని ఓటు వేసేందుకు తీసుకురావాలని, ప్రతి ఒక్కరిచే ఫ్యాను గుర్తుకు ఓటు వేయించాలని కోరారు.

షాలినిపై దాడి చేసిన వారిని శిక్షించండి

విశాలాంధ్ర– శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి మండలం ఎంపేడు పంచాయతీ ఈశ్వరయ్య కాలనీ అంగన్వాడీ కార్యకర్త బేబీ షాలినిపై దాడికి పాల్పడ్డ అధికార పార్టీ నేతలపై వెంటనే కేసులు నమోదు చేసి కఠిన శిక్షపడేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఏఐటీయూసీ, సీఐటీయూ నాయకులు డిమాండు చేశారు. అధికార పార్టీ నేతల దాడిలో తీవ్రంగా గాయపడి స్థానిక ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న అంగన్వాడీ కార్యకర్త బేబీ షాలినిని శుక్రవారం ప్రజాసంఘాల నాయకులు పరామర్శించారు. ఆమెపై అధికార పార్టీ నేతలు దాడి చేసిన తీరును తెలుసుకొని విచారం వ్యక్తం చేశారు. ఆమె ఓ మహిళ అన్న కనీస ఆలోచన కూడా లేకుండా ప్రాణం పోయేలా విచక్షణ రహితంగా దాడి చేయడం సభ్య సమాజం తలదించుకునే ఘటనని సీఐటీయూ జిల్లా కార్యదర్శి పెనగడం గురవయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసి నాయకులు జనమాల గురవయ్య, మించల శివకుమార్, రొద్ద గోపి, సీఐటీయూ నాయకులు గంధం మణి, రాజా, వెలివేంద్రం, గురునాథం తదితరులు పాల్గొన్నారు.

12వ వార్డులో రేవంత్ చక్రవర్తి ప్రచారం

విశాలాంధ్ర – గూడూరు : గూడూరు పట్టణంలోని 12వ వార్డులో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ తనయుడు డాక్టర్ మేరిగ రేవంత్ చక్రవర్తి ముమ్మరంగా ప్రచారం చేపట్టారు. గాంధీబొమ్మ సెంటర్, బజారు వీధి, నారాయణమ్మ వీధి, కుమ్మరవీధి ప్రాంతాలలో వైసీపీ నాయకులతో కలిసి ఇంటింటికీ తిరిగి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా వైసీపీ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను వివరించారు. కరపత్రాలు పంపిణీ చేశారు. వైసీపీ అభ్యర్థి తన తండ్రి మేరిగ మురళీధర్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో వైసీపీ నాయకులు బొమ్మిడి శ్రీనివాసులు, నాసిన నాగులు, చోళవరం గిరిబాబు, జమ్మల వాసు, రాఘవరెడ్డి, ఆన్నం మురళి, తాళ్లూరు శ్రీనివాసులు, అల్తాఫ్, రఫీ, సురేష్ రెడ్డి, పూర్ణ చంద్ర, నారాయణ రెడ్డి, వెంకటేశ్వర్లు, బిక్కు సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

జేవీవీ సేవలు అభినందనీయం

విశాలాంధ్ర – గూడూరు : గత పదేళ్లుగా జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ప్రతి నెలా ఏరియా ఆసుపత్రిలో వైద్య పరీక్షలకు వచ్చిన గర్భిణీలు, బాలింతలకు పౌష్టిక ఆహార పంపిణీ కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని డాక్టర్ ఎన్. హరి ప్రసాద్ అన్నారు. శుక్రవారం జేవీవీ ఆధ్వర్యంలో ఏరియా ఆస్పత్రిలో గర్భిణులకు పౌష్టికాహార పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. మంచి సేవా కార్యక్రమంలో తనని కూడా భాగస్వామ్యం చేయడం ఆనందంగా ఉందని తెలిపారు. ప్రధానమంత్రి మాతృత్వ సురక్ష అభయాన్ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక గూడూరు శాఖ అధ్యక్షుడు రాజేంద్ర ప్రసాద్, వైద్యులు రాజా తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ స్టేషన్లను పర్యవేక్షిస్తున్న ఆర్డీవో

విశాలాంధ్ర – పుత్తూరు టౌన్: పుత్తూరు రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా పుత్తూరు పురపాలక సంఘ పరిధిలో 43 పోలింగ్ స్టేషన్లను 170 నగిరి నియోజకవర్గం రిటర్నింగ్ ఆఫీసర్ ఆర్డిఓ కె వెంకట్ రెడ్డి పుత్తూరు మున్సిపల్ కమిషనర్ కె ఎల్ ఎన్ రెడ్డి వారితో కలిసి గురువారం ఉదయం క్షేత్రస్థాయిలో పోలింగ్ స్టేషన్ నందు తీసుకోవాల్సిన జాగ్రత్తలను గురించి క్లుప్తంగా తెలియజేయడం జరిగింది రాబోవు 2024 సాధారణ ఎన్నికల్లో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎన్నికలు సజీవంగా జరిగేలా తగిన చర్యలు చేపట్టవలసిందిగా ఆదేశించారు ఈ కార్యక్రమంలో సెక్టార్ ఆఫీసర్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ టి చంద్రశేఖర్ రెడ్డి టిపిఓ వివిఎన్ మూర్తి ఏఈ వేణు మనోహర్ మున్సిపల్ ఏఈలు ఎస్ కార్తికేయన్ ఏ హేమ శేఖర్ తో పాటు పోలింగ్ స్టేషన్ బి ఎల్ వో లు తదితరులు పాల్గొన్నారు.

గర్భవతులు ప్రతి నెల వైద్య పరీక్షలు చేసుకోవాలి

విశాలాంధ్ర – బుచ్చినాయు కండ్రిగ : కేంద్ర ప్రభుత్వం గర్భవతులకు అందిస్తున్న ప్రధాని మంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ వారు అందిస్తున్న సేవలను గర్భం దాల్చిన ప్రతి మహిళ కచ్చితంగా ప్రతినెలకు వైద్య పరీక్షలు చేసుకోవాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి దివాకర్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్య కేంద్రం నందు శుక్రవారం గర్భవతులకు పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య అధికారి మాట్లాడుతూ , కేంద్ర ప్రభుత్వం వారు ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ పథకం ద్వారా అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా వైద్యాధికారి మాధవి, సిహెచ్ఓ వెంకటేశ్వర్లు, ఆరోగ్య సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు,

మళ్ళీ వైకాపా ప్రభుత్వమే రావాలి: చెవిరెడ్డి ధ్యానేష్ రెడ్డి

విశాలాంధ్ర – పాకాల : రాష్ట్రంలో సంక్షేమం ,అభివృద్ధి కొనసాగాలంటే వైకాపా ప్రభుత్వమే మళ్ళీ అధికారంలోకి రావాలని చంద్రగిరి నియోజకవర్గ వైకాపా అభ్యర్థి, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి సోదరుడు చెవిరెడ్డి ధ్యానేష్ రెడ్డి తెలిపారు. శుక్రవారం పాకాల మండలంలోని కే వడ్డేపల్లి , లింగనపల్లి గ్రామపంచాయతీలలో ధ్యానేష్ రెడ్డి ఆధ్వర్యంలో మీతోనే మీ మోహిత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చెంచులక్ష్మి కాలనీ, అమ్మగారిపల్లె,తోటి హరిజనవాడ ,పాతూరు, గొట్టిపాటి హరిజనవాడ, కంబాలమిట్ట,కావలి వారి పల్లె ,లింగనపల్లెలలో ఇంటింటికివెళ్లి వైకాపా పాలనలో జరిగిన అభివృద్ధిని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మైనింగ్ అడ్డుకుంటున్న అధికారులపై ఫిర్యాదు

విశాలాంధ్ర – గూడూరు: అసెంబ్లీ నియోజకవర్గ ప్రాంతంలో మైనింగ్ కార్యకలాపాలు సజావుగా జరగకుండా అడ్డుకుంటున్న పలువురు మైనింగ్ అధికారులపై ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేస్తామని ఎన్నికల కమిషన్ విచారణ జరిపి ఆ అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఎన్డీయే కూటమి రాజకీయ పార్టీలు కోరుతున్నట్లు గూడూరు అసెంబ్లీ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పాశం సునీల్ కుమార్ తెలిపారు.

ఇండియా కూటమి అభ్యర్థి శివశంకర్ ను గెలిపించండి: సిపిఐ

విశాలాంధ్ర - పలమనేరు : సార్వత్రిక ఎన్నికల్లో వైసిపీ ,బిజెపి దాని మిత్రపక్ష టిడిపి,జనసేన పార్టీలను ఓడించి, ఇండియా కూటమి తరపున పోటీ చేస్తున్న సిపిఐ,బలపరుస్తున్న ,కాంగ్రెస్ పార్టి అభ్యర్థి శివశంకర్ ను ఎంఎల్ఏ గా గెలిపించాలని సిపిఐ,జిల్లా కార్యదర్శి,యస్. నాగరాజు,సహాయ కార్యదర్శి టి.జనార్ధన్ లు పిలుపిచ్చారు.. శుక్రవారం పలమనేరు గంగమ్మ తోపులో జరిగిన పలమనేరు సిపిఐ నియోజకవర్గ సమావేశం సుబ్రమణ్యం అధ్యక్షతన జరిగింది.. సమావేశంలో పాల్గొన్న నాగరాజు, జనార్ధన్ లు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం గత 10 సంలుగా,,రాష్ట్రంలోని వైసీపీకి ప్రభుత్వం 5 సం//లు గా ప్రజావ్యతి రేక కార్యక్రమాలను పెంచి పోషించిన ఫలితంగా నేడు ప్రజా గ్రహానికి గద్దెదిగబోతున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి రాకముందు రైతులు ఆదాయం రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని నమ్మబలికి అందు కు విరుద్ధంగా వారిపై కాల్పులు జరిపి 500 మందికి పైగా రైతులను పొట్టన పెట్టుకొన్న దుర్మార్గ ప్రభుత్వమని పేర్కొన్నారు. కార్మిక వ్యతిరేక చర్యలకు పూనుకొని కార్మిక చట్టాలను రద్దు చేశారని, దేశవ్యాప్తంగా ప్రభుత్వ రంగాన్ని నిర్వీర్యం చేసి కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తు న్నారని పేర్కొన్నారు. డీజిల్, పెట్రోల్ ,గ్యాస్ ధరలు విపరీతంగా పెంచి సామాన్యుని నడ్డి విరిచారని తెలిపారు. ప్రజా వ్యతిరేక చర్యలను పక్కదారి పట్టించేందుకు హిందూ త్వ రాజకీ యాల ఆజ్యం పోసి అయోధ్య రామాలయం ను పూర్తి కాకపోయినా ప్రారంభం చేసి చరిత్ర హీనులుగా మారారని పేర్కొన్నారు. మణిపూర్ లో మహిళలను దారుణంగా వివస్త్ర చేసి ఊరేగించడం సభ్య సమాజానికి తలవంపు తెచ్చారని తెలిపారు. రాష్ట్రానికి ప్రత్యేక హెూదా, పోలవరం, రాయలసీమకు ప్యాకేజీ కి తిలోదికాలు ఇచ్చారని అన్నారు. రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అధోగతి పాలు చేశారన్నారు.రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వం సైతం ఎన్నికల్లో చెప్పిన హామీలు 90శాతంపైగా పరిష్కరించక పోగా దానికి భిన్నంగా గొప్పలు చెప్పుకుంటూ నియంతృత్వ పద్ధతులు అవలంభించారని పేర్కొన్నారు. రాష్ట్రంలో రాజధాని లేకుండా, నీటి ప్రాజెక్టుల ఊసే లేకుండా సహకారంగాన్ని నిర్వీర్యం చేసి రైతులను నట్టేట మంచారన్నారు. పాడి రైతులకు లీటర్కుకు ? 4 సబ్సిడీ గాలికి వదిలేసారని పేర్కొన్నారు. సిరి కల్చర్ రైతులకు? 50 ప్రోత్సాహం గాలికి వదిలివేశారని మైనింగ్, మద్యం, గంజాయి వ్యాపారంగా మార్చి రాష్ట్ర ప్రజలను దోపిడీ చేసి వారిని బానిసలుగా మార్చారని తెలిపారు. రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీల పై, ప్రజా సంఘాల పైన నిత్యం దాడులు జరుపుతూ అక్రమ కేసులు బనాయించి ప్రజాస్వా మ్యం ఖూనీ చేశారని అన్నారు .దళితులపైన మహిళలపై లెక్కలేనన్ని దారుణాలు ఒడిగట్టారని పేర్కొన్నారు. అలాగే తెలుగుదేశం జనసేన పార్టీ లు సైతం మతోన్మాద బిజెపితో జతకడంతో కమ్యూనిస్టు పార్టీ వాటిని దూరంగా పెట్టబోతుందని తెలిపారు. దేశంలో రాష్ట్రంలో ఇండియా కూటమి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో పలమనేరు నియోజకవర్గం సిపిఐ కార్యదర్శి ఎం సుబ్రహ్మణ్యం, సిపిఐ పలమనేరు పట్టణ కార్యదర్శి బి .మంజునాథ్ బాబు,నాయకులు గుర్రప్ప, రామమూర్తి,శంకర్, కదిరప్ప ,సురేష్ పాల్గొన్నారు.

దేశంలో మార్పు అనివార్యం

14న షర్మిల సభను విజయవంతం చేయండి : పోతుగుంట రాజేష్ నాయుడు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: మతతత్వ బీజేపీ పాలనలో మునిగిపోతున్న భారత నావను కాపాడాలంటే మార్పు అనివార్యమని... అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఇండియా కూటమి శ్రీకాళహస్తి నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి పోతుగుంట రాజేష్ నాయుడు అన్నారు. శ్రీకాళహస్తి పట్టణం గోపాలవన ంలోని పోతుగుంట రాజేష్ నాయుడు నివాసంలో శుక్రవారం ఇండియా కూటమి మిత్రప క్షాలతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈనెల 14వ తేదీ ఆదివారం శ్రీకాళహస్తి పట్టణంలోని భేరివారిమండపం వద్ద నిర్వహించ నున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిలరెడ్డి బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆయన కోరారు. తన తండ్రి పోతుగుంట గురవయ్య నాయుడు టీడీపీకి ఎనలేని సేవలు చేశారని గుర్తు చేశారు. మచ్చలేని నాయకుడిగా... అజాతశత్రువుగా కీర్తి గడించిన తన తండ్రికి టీడీపీ అధిష్టానం ఎమ్మెల్యే టికెట్టు ఇవ్వడంలో విస్మరించిందని వాపోయారు. విద్యావంతుడిగా, యువకుడిగా శ్రీకాళహస్తి రాజకీయాల్లో, అభివృద్ధిలో తాను మార్పు కోరుకుంటున్నానని... ఆ మార్పు కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని నమ్మి హస్తం గూటికి చేరినట్లు స్పష్టం చేశారు. కాంగ్రెస్ అధిష్టానం తనకు ఆపన్న హస్తం అందించి ఎమ్మెల్యే టికెట్ కేటాయించినందుకు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, వైఎస్ షర్మిల, చింతా మోహన్ కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. తనకు ఒక్కసారి అవకాశం కల్పిస్తే శ్రీకాళహస్తి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపి శ్రీకాళహస్తి రాజకీయ చరిత్రలో తనకంటూ ఓ స్థానాన్ని లిఖించుకుంటానంటూ ధీమా వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికల్లో దేశ, రాష్ట్ర ప్రజలు హస్తం గుర్తుకు ఓటేసి కాంగ్రెస్ ను గెలిపించాలని... మార్పును స్వాగతించాలని పిలుపుని చ్చారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు గంటా శ్రీనివాసులు, చిరంజీవి, కూలి రవి, సీపీఐ నాయకులు జనమాల గురవయ్య, మించల శివకుమార్, సీపీఎం నాయకులు గంధం మణి, పెనగడం గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి రూరల్ లో వైసీపీకి షాక్

- టీడీపీలో కొనసాగుతున్న వలసలు

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : తిరుపతి రూరల్ మండలంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కి వరుసగా షాక్'లు ఇస్తున్నారు ఆ పార్టీ నేతలు.. ఆ పార్టీ విధివిధానాలు నచ్చక చంద్రగిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని పై నమ్మకంతో టీడీపీలోకి క్యూ కడుతున్నారు. శుక్రవారం శ్రీనివాసపురం పంచాయతీ వైస్ సర్పంచ్ జే బి సునీల్ చౌదరి, వార్డ్ మెంబర్ మురళి, ఓటేరు పంచాయతీ వార్డ్ మెంబర్ మధు, రవి, పవన్ రెడ్డి, లోకేష్, దినేష్ , చంద్ర, సురేష్, చందు చౌదరి మరియు తదితరులు పులివర్తి నాని సమక్షంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. తెలుగుదేశం పార్టీ సిద్ధాంతాలు, పులివర్తి నాని పోరాట పటిమ మమ్మల్ని వైసీపీని వీడేలా చేశాయని కొత్తగా పార్టీలో చేరిన వారన్నారు. పులివర్తి నాని గెలుపు కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

22న శ్రీ సీతారాముల కల్యాణానికి విస్తృత ఏర్పాట్లు

- ప్రతిష్టాత్మకంగా కోదండరాముని బ్రహ్మోత్సవాలు

- టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డి

విశాలాంధ్ర - తిరుపతి : ఒంటిమిట్ట శ్రీకోదండరామాలయంలో శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలలో శ్రీ సీతారాముల కల్యాణాన్ని అత్యంత వైభవంగా నిర్వహించేందుకు పగడ్బంది ఏర్పాట్లు చేయాలని టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డి అధికారులను ఆదేశించారు. బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై వైఎస్ఆర్ కడప జిల్లా కలెక్టర్ విజయరామరాజు, టీటీడీ జేఈవో వీరబ్రహ్మం, జిల్లా ఎస్పీ సిదార్థ కౌశల్ తో కలసి శుక్రవారం ఈవో ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం పిఏసిలోని సమావేశ హాలులో ఈవో బ్రహ్మోత్సవాలు, కల్యాణోత్సవ ఏర్పాట్లపై జిల్లా, టీటీడీ అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ, ఏప్రిల్ 22న సాయంత్రం 6.30 నుండి రాత్రి 8.30 గంటల వరకు జరిగే శ్రీ సీతారాముల కల్యాణాన్ని వైభవంగా నిర్వహించేందుకు టీటీడీ, జిల్లా యంత్రాగంతో సమన్వయం చేసుకుని ముందస్తు ఏర్పాట్లు చేయాలన్నారు. కల్యాణానికి వచ్చే భక్తులకు అన్నప్రసాదాలు, తాగునీరు, మజ్జిగ ప్యాకెట్లు, విరివిగా అందేలా ముందస్తు ఏర్పాట్లు చేయాలన్నారు. కౌంటర్లలోను, గ్యాలరీలలో ఉన్న భక్తులకు ప్రసాదాల పంపిణీకి అవసరమైనంత మంది శ్రీవారి సేవకులను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. భద్రత, శానిటేషన్, తాత్కాలిక మరుగుదొడ్లు, తాగునీరు, అన్నప్రసాదాలు, విద్యుత్ సరఫరా, ట్రాఫిక్ కంట్రోల్, ఆర్టీసీ రవాణా సౌకర్యం, సూచిక బోర్డులు, కంట్రోల్ రూం, సీసీ కెమెరాలు, కల్యాణోత్సవం సందర్భంగా విద్యుదీకరణ అంశాలు, అగ్నిమాపక వాహనం, వైద్య ఆరోగ్యశాఖ వారిచే వైద్య శిబిరం, హెల్ప్ డెస్క్ ల ఏర్పాటు తదితర అంశాల పై సమీక్షించి పలు సూచనలు చేశారు.ఈ ఏడాది భక్తులకు కావాల్సిన అన్ని రకాల వసతులను శాశ్వత ప్రాతిపదికన నిర్మించినట్లు చెప్పారు.జిల్లా యంత్రాంగం తరపున వివిధ శాఖల అధికారులకు, టీటీడీ తరపున ఆయా విభాగాల అధికారులకు బాధ్యతలు అప్పగిం చామని చెప్పారు. వాటిని సమన్వయంతో పూర్తి చేసి కల్యాణో త్సవాన్ని విజయవంతం చేయడానికి కృషి చేయాలన్నారు. అనంతరం కలెక్టర్ శ్రీ విజయరామరాజు మాట్లాడుతూ, ఏప్రిల్ 15వ తేదీ లోపు శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాల పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. భక్తుల సౌకర్యార్థం ఎపిఎస్ ఆర్టిసి ద్వారా అదనపు బస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కల్యాణ వేదిక వద్ద గ్యాలరీలు, పటిష్టమైన బ్యారికేడ్లు, సిసి కెమెరాలు ఏర్పాటు చేయలన్నారు. భక్తుల కోసం వైద్య శిబిరాలు, ప్రథమ చికిత్స కేంద్రాలతో పాటు పారామెడికల్ సిబ్బంది, మందులు, అంబులెన్సులు, గ్లూకోజ్, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ గణేష్ కుమార్, కడప మున్సిపల్ కమిషనర్ ప్రవీణ్ చంద్, ఎస్వీబిసి సిఈవో షణ్ముఖ కుమార్, టీటీడీ సిఈ నాగేశ్వరరావు, డెప్యూటీ ఈవో నటేష్‌బాబు, వివిధ శాఖల జిల్లా అధికారులు, టీటీడీ అధికారులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీ కోదండరాముని రథోత్సవం

విశాలాంధ్ర - తిరుపతి : తిరుపతి శ్రీ కోదండరామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఎనిమిదో రోజు శుక్రవారం ఉదయం స్వామివారి రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది.ఉదయం 7 నుండి 9 గంటల వరకు శ్రీ సీతాలక్ష్మణ సమేత కోదండరాములవారు రథాన్ని అధిష్టించి నాలుగు మాడ వీధుల్లో విహరించారు. డప్పు వాయిద్యాలు, భజన బృందాలు కోలాటాలు ఆడుతుండగా భక్తులు రథాన్ని లాగారు. అడుగడుగునా భక్తులు కర్పూర నీరాజనాలు అందించారు. రథం నాలుగు మాడ వీధుల్లో ఊరేగి యథాస్థానానికి చేరిన తరువాత ప్రబంధం, వేద శాత్తుమొర నిర్వహించి హారతి ఇచ్చారు.ఆత్మ రథికుడు, శరీరమే రథం, బుద్ధి సారథి, మనస్సు పగ్గం, ఇంద్రియాలే గుర్రాలు, విషయాలే వీధులు. ఈ రీతిలో శరీరాన్ని రథంతో పోల్చడంతో స్థూల శరీరం వేరని, ఆత్మ అందుకు భిన్నమనే ఆత్మానాత్మ వివేకం కలుగుతుంది. రథోత్సవంలో ముఖ్యంగా కలిగే తత్త్వ జ్ఞానమిదే.మధ్యాహ్నం 3 నుండి సాయంత్రం 4 గంటల వరకు అర్చకులు తిరుమంజనం, ఆస్థానం నిర్వహించనున్నారు. రాత్రి 7 నుండి 8.30 గంటల వరకు అశ్వవాహన సేవ వేడుకగా జరగనుంది. వాహనసేవలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్‌స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్‌స్వామి, డెప్యూటీ ఈవోలు గోవింద రాజన్, నాగరత్న, ఏఈవో పార్థసారథి, సూపరింటెండెంట్ సోమశేఖర్, ఇంజనీరింగ్, పోలీస్, విజిలెన్స్ అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.ఏప్రిల్ 13న చక్రస్నానం శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం 9 నుండి 10.30 గంటల వరకు కపిలతీర్థంలో చక్రస్నానం వైభవంగా జరుగనుంది.

జగన్ రెడ్డికి, పెద్దిరెడ్డికికీ

ఇవే చివరి ఎన్నికలు

విశాలాంధ్ర - పలమనేరు: మాజీ మంత్రి అమరనాథ రెడ్డి నిన్నటి దినం గురువారం పెద్దపంజాణి మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతల ఆత్మీయ సమావేశానికి హాజరైన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ మాజీ మంత్రి అమరనాథ రెడ్డి శుక్రవారం మీడియా సమావేశంలో వ్యంగ్యాస్త్రాలు సంధించారు.నిన్న ఈ రాష్ట్రంలో ఓ పెద్ద మంత్రి ఈ నియోజక వర్గంలోకి వచ్చి కామెంట్ చేయడం జరిగిందనీ నాకు కాదు చివరి ఎన్నికలు జగన్ రెడ్డికి.... పెద్దిరెడ్డికి వారిద్దరికీ ఇవి చివరి ఎన్నికలు అవుతాయన్నారు. ఎందుకంటే ఇంకో ఎన్నికల పోటీ చేసేందుకు పెద్దిరెడ్డికి వయసు ఉండదు.... జగన్మోహన్ రెడ్డి పోటీ చేయాలంటే జనం ఒప్పుకోరు కాబట్టి 2024 ఇద్దరికీ చివరి ఎన్నికలు అని జోస్యం చెప్పారు.పుంగనూరు నియోజకవర్గం, పలమనేరు నియోజకవర్గం గురించి మాట్లాడటం జరిగిందని 45 ఏళ్ళ నుంచి మా తండ్రి పుంగనూరు నియోజకవర్గం రాజకీయాల్లో ఉన్నారు... మా తాతగారు డిస్టిక్ బోర్డు మెంబర్ గా పని చేశారనీ గుర్తు చేశారు. కుటుంబాల గురించి మాట్లాడాలంటే చాలా ఉంది.... కానీ నేను విజ్ఞతతో మాట్లాడడం లేదనీ తెలిపారు.పుంగనూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసింది నేనేనని.... నేను, మా తండ్రి అభివృద్ధి ఏమి చేయలేదని మాట్లాడారు.అయితే ఈయన రెండో దశ మంత్రి అయ్యారు.. ఇప్పుడు ఐదేళ్లు కంటిన్యూగా మంత్రిగా పనిచే శారు .కానీ నేను 22 నెలలే మంత్రిగా ఉన్నానని ఇప్పుడు ఈయన మంత్రి గా ఈ ఐదేళ్లలో చేసిన పనులన్నీ గత ప్రభుత్వంలో ఈఏపీ కింద పంచాయతీరాజ్ మంత్రిగా నారా లోకేష్ ఉన్నపుడు నేను తీసుకోచ్చిన రోడ్డులే ఆయన వేశారన్నారు. మంత్రి పెద్దిరెడ్డి రామచం ద్రారెడ్డికి చురక అంటించారు.కాబట్టి పుంగనూరులో అభివృద్ధి చేసింది మేమే... పలమనేరు లోను అభివృద్ధి చేసింది మేమే నన్నారు. 22 నెలలుగా నేను తెచ్చిన రోడ్లే తమరేశారు... ఆ పనులే తమరు చేశారు.తమరు కాంట్రాక్టర్ కాబట్టి వేసిన రోడ్లన్నీ నేనే వేశాను అంటే ఎలా.. అని వ్యాఖ్యానించారు.నువ్వు చేసిన అభివృద్ధి అంతా ప్రజల కు.... లేనిపోనివి మాట్లాడడం మానుకో పెద్దిరెడ్డి కి హితవు పలి కారు. అభివృద్ధి చేసింది మేమే.. పుంగనూరులో చేసింది మేమేనని ఆ రోజు నేను మంజూరు చేసిన పనులే నని గుర్తు చేశారు.